RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:98 FRIDAY ,SEPTEMBER 18,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :98 శుక్రవారం, సెప్టెంబర్ 18, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# అన్యాయాన్ని ఎదిరించడం తెలంగాణ గడ్డ స్వభావం



●అమరవీరులకు నివాళులర్పించిన రేవంత్ రెడ్డి

●సామాజిక న్యాయమే పునాదిగా పాలన అందిస్తున్నామన్న సీఎం

●రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు

●రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోలపరిచాయి

●రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన

●2.25 లక్షల మందికి కొత్త పింఛన్లు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ : సెప్టెంబరు 17ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు గన్‌పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు తరతరాల అణచివేత, దోపిడీ, భూస్వామ్య, 2లో




## కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం పరిసరాల్లో ప్రభుత్వ భూముల వివరాల సేకరణ..!

కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు

సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా

కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం పరిసరాల్లో ప్రభుత్వ భూముల వివరాలు సేకరిస్తున్నారు. 2



## స్టేషన్ బెయిల్ కోసం రూ.10లక్షల లంచం కీసర సీఐ, ఎస్సై అరెస్ట్, స్థానికుల సంబరాలు



●గణేశుల నిమజ్జనం విధుల్లో ఉండి రూ.5 లక్షల లంచం ●సీఐ, ఎస్సై ఇళ్లలోనూ సోదాలు ●బాణాసంచా కాల్చి సంబరాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :నిందితుడికి బెయిల్ ఇచ్చేందుకు కీసర సీఐ రూ.10 లక్షలు డిమాండ్ చేశారు. డబ్బు తీసుకునే బాధ్యతను ఎస్సైకి అప్పగించారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో ఇద్దరినీ అరెస్ట్? చేశారు. వారి ఇళ్లలో ఏసీబీ సోదాలు చేస్తోందిమేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం అర్ధరాత్రి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సోదాలు చేయడం కలకలం సృష్టించింది. కీసర సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు, ఎస్సై జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే, ఓ కేసు విషయంలో నిందితుడికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు సీఐ ఏకంగా రూ.10 లక్షలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో నిందితుడితో రకరకాల మిగతా2లో



వెలిగిపోతున్న తెలంగాణ భారత దేశానికే దిశానిర్దేశం చేస్తున్న

# అభివృద్ధి సంక్షేమ పథకాలు

తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం:భారతదేశ పటంలో తెలంగాణ ఈనాడు ఒక మెరుస్తున్న నక్షత్రంలా ప్రకాశిస్తోంది. ఉద్యమాల గడ్డగా, పోరాటాల నిలయంగా చరిత్రకెక్కిన ఈ నేల, ఇప్పుడు హక్కుల సాధన నుంచి అభివృద్ధి-సంక్షేమాల సమ్మేళనం వైపు వడివడిగా అడుగులు వేస్తోంది. దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ అమలవుతున్న సమగ్ర ప్రగతి ప్రయాణం, భారతదేశంలోనే తెలంగాణను ఒక ప్రత్యేకమైన ఆదర్శ నమూనాగా నిలబెడుతోంది. ప్రజా సంక్షేమం -- ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోంది. సాధారణంగా సంక్షేమం అంటే కేవలం లబ్ధి చేకూర్చడం మాత్రమే కాదు; పేదవాడి మిగతా2లో

## పట్టభద్రుల ఎన్నికల కోసం గతంలో ఓటున్న వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి సీఈఓ



తెలంగాణ పత్రిక ప్రతినిధి : గ్రాడ్యుయేట్స్ ఓట్ల నమోదు కోసం ఈనెల 20న ఈసీ పబ్లిక్ నోటీసు ఇవ్వనుంది. నవంబర్ 6 వరకు పట్టభద్రుల ఓటరు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని ఎన్నికల కమిషన్ తెలిపింది. రాష్ట్రంలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలకు ఈసీ కసరత్తు చేపట్టింది. మహబూబ్‌నగర్-హైదరాబాద్-రంగారెడ్డితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూలు ప్రకటించింది. ఎమ్మెల్సీలు వాణిదేవి, తీన్మార్ మల్లన్న పదవీకాలం మార్చితో ముగియనుండటంతో ఆ స్థానాల్లో మిగతా2లో

# 2004 అఫిడవిట్‌లో ఒక్క ఎకరం లేదు

2004 అఫిడవిట్‌లో కేసీఆర్‌కు భూమి లేదన్న పొంగులేటి

ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని ప్రశ్న

కేసీఆర్ భూస్వామ్య కుటుంబంలో పుట్టారన్న బీఆర్ఎస్ వాదనపై కౌంటర్

ఎన్నికల అఫిడవిట్లలో ఆస్తుల పెరుగుదల కనిపిస్తోందన్న మంత్రి 2



# 933 ఎకరాలు ఉన్నట్లు నిరూపిస్తే రాసిస్తాం



సిట్టింగ్ జడ్జితో విచారణకు కేటీఆర్ సవాల్

కేసీఆర్ ఆస్తులపై ఆరోపణలను ఖండించిన కేటీఆర్

67 ఎకరాల భూమిపై కేటీఆర్ వివరణ

933 ఎకరాలు ఉన్నట్లు నిరూపిస్తే రాసిస్తామని ప్రకటన

రేవంత్ ఆస్తులపైనా కేటీఆర్ ప్రశ్నలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : మాజీ సీఎం కేసీఆర్ ఆస్తులపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సవాల్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అసెంబ్లీలో కేసీఆర్ కుటుంబ సభ్యుల భూములపై రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ఇన్నాళ్లూ ప్రచారం చేసి.. అసెంబ్లీలో మాత్రం 67 ఎకరాలు ఉన్నట్లు సీఎం చెప్పారని కేటీఆర్ అన్నారు. తప్పుడు ప్రచారం మిగతా2లో

# చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు

●తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న కిషన్ రెడ్డి

●రజాకార్ల ఘోరాలను గత పాలకులు తొక్కిపెట్టారని మండిపాటు

●ఎంఐఎంకు అనుకూలంగా రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని విమర్శ



తెలంగాణ పత్రిక ప్రతినిధి : సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... 2లో

## తెలంగాణ పోలీస్ నియామక పరీక్షల తేదీలు ఇవే!

తెలంగాణలో ఎస్ఐ, కానిస్టేబుల్ రాత పరీక్షల తేదీలు విడుదల

నవంబర్ 29న ఎస్ఐ, డిసెంబర్ 20న కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష

మొత్తం 7,437 పోస్టులకు 5.77 లక్షలకు పైగా దరఖాస్తులు

## సెప్టెంబరు 17 చరిత్రకు మతం రంగు పులిమే ప్రయత్నం జరుగుతోంది

●సెప్టెంబర్ 17 సందర్భంగా జెండా ఆవిష్కరించిన కవిత ●తెలంగాణ పోరాట స్ఫూర్తిని గుర్తుచేసిన తెలంగాణ రక్షణ సేన అధినేత్రి ●కాంగ్రెస్, బీజేపీలపై కవిత విమర్శలు ●విలీన చరిత్రను వక్రీకరిస్తున్నాయని ఆరోపణ ●మతాలకు అతీతంగా ప్రజలు పోరాడారని వెల్లడి 2

# అన్యాయాన్ని ఎదిరించడం తెలంగాణ గడ్డ స్వభావం

సెప్టెంబరు 17ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు గన్‌పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. తరతరాల అణచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అని అభివర్ణించారు. అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ప్రజా చైతన్యాన్ని రగిలించిందని తెలిపారు. సెప్టెంబరు 17వ తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు గన్‌పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.

**రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోలపరిచాయి**

సమ్మక్క-సారలమ్మ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ తెలంగాణ గడ్డ స్వభావమని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని, నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిందన్నారు. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, అణచివేతలు చివరి దశలో రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోల పరిచాయని గుర్తు చేశారు. భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడిందని, నిజాం ఆంధ్ర మహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు రగిలాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి కోసం కమ్యూనిస్టులు పోరాటం చేశారని అన్నారు. రావి నారాయణ రెడ్డి, భీంరెడ్డి నర్సింహా రెడ్డి, చాకలి ఐలమ్మ వంటి యోధులు పోరాటాలకు నాయకత్వం వహించడం గొప్ప విషయమన్నారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్ష మేరకు నెహ్రూ, పటేల్ నాయకత్వంలో సైనిక చర్య చేపట్టారని వివరించారు. తరతరాల అణచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ. అస్తిత్వం, ఆత్మ గౌరవం, హక్కుల కోసం ఈ నేల ప్రజా చైతన్యాన్ని రగిలించింది. సమ్మక్క-సారలమ్మ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం. - సీఎం రేవంత్ రెడ్డి

**రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన**

ఆపరేషన్ పోలో అనంతరం ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ భారత ప్రభుత్వానికి లొంగిపోయినట్లు సీఎం తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ అధికారికంగా భారత్‌లో అంతర్భాగమైందన్నారు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భం సెప్టెంబరు 17వ తేదీ అని గుర్తుచేశారు. సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజాపాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతో పోటీపడుతోందని చెప్పారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలుగా ఉందని, దేశ తలసరి ఆదాయం కంటే 91 శాతం ఇది అధికమని అన్నారు.

**2.25 లక్షల మందికి కొత్త పింఛన్లు**

కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా కోసం న్యాయ పోరాటం చేస్తున్నామని, పెండింగ్ ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని సీఎం చెప్పారు. తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ సగర్వంగా జీవించాలని, ఆర్థిక స్వావలంబన సాధించాలనేది తమ ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. 1.06 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, 2.25 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రకటించారు. ప్రతి కుటుంబం ఆత్మ గౌరవంతో జీవించాలనేది తమ ప్రభుత్వ ఆశయమన్నారు. హైదరాబాద్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపినట్లు గుర్తు చేశారు.

## కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం పరిసరాల్లో ప్రభుత్వ భూముల వివరాల సేకరణ..!

కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం పరిసరాల్లో ప్రభుత్వ భూముల వివరాలు సేకరిస్తున్నారు. సర్వే నెంబర్లు, గతంలో ఉన్న రైతుల పేర్లు, ప్రస్తుత రెవెన్యూ రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నారు. నివేదికలు సిద్ధం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలోని మర్కుక్ మండలం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సంబంధించిన భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఈ ఫామ్?హౌస్?కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లు, గతంలో ఉన్న రైతుల పేర్లు, ప్రస్తుత రికార్డులను రెవెన్యూ అధికారులు నివేదికల రూపంలో తయారు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశించిన విషయం విదితమే. ఈ క్రమంలో ఎర్రవల్లి ఫామ్?హౌస్?పై అధికారులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే ఆర్డీవో చంద్రకళ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూమిని పరిశీలించారు. మర్కూక్ తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ఎర్రవల్లిలోని సర్వేనంబర్ 325లో ప్రభుత్వ భూములను పరిశీలించారు.కేసీఆర్ ఫామ్‌హౌస్ పై విచారణకు సీఎం ఆదేశం మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పై సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో 295 ఎకరాల భూమి ఉందని సీఎం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వివరించారు. కేసీఆర్ కుటుంబ ఆస్తులకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వంలో అక్రమంగా ఆస్తులు సంపాదించారని సీఎం ఆరోపించారు. 700 ఎకరాల ఫామ్‌హౌస్ కేసీఆర్‌కు ఉందా లేదా తేల్చాలని ఆయన ఆదేశించారు. 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కేసీఆర్ ఎందుకు చెప్పలేదని రేవంత్ రెడ్డి నిలదీశారు. ఫామ్‌హౌస్‌లోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచిపెడతానని, శుద్ధి చేసిన చోటే దళితులకు భూములిచ్చి యజమానులను చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు.

## స్టేషన్ బెయిల్ కోసం రూ.10లక్షల లంచం కీసర సీఐ, ఎస్సై అరెస్ట్, స్థానికుల సంబరాలు.

ఈ క్రమంలో నిందితుడితో రకరకాల పనులు చేయించుకున్నారుఎస్సైకి డబ్బు తీసుకునే బాధ్యత కొన్ని రోజులు బిర్యానీలు, కూల్ డ్రింక్స్ తీసుకురావాలంటూ స్థాయి మరచి అధికారిన్ని దుర్వినియోగ పరచి వేధింపులకు గురి చేశారు. ఆ వేధింపులు తట్టుకోలేకపోయిన బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మరోవైపు లంచంగా డిమాండ్ చేసిన డబ్బు తీసుకునే బాధ్యతను సీఐ ఎస్సైకి అప్పగించారు. ఈ సమాచారంతో ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్ ఆధ్వర్యంలో అధికారులు రంగంలోకి దిగారు.

**గణేశుల నిమజ్జనం విధుల్లో ఉండి రూ.5 లక్షల లంచం**

కీసర చెరువుగట్టు వద్ద గణేశుల నిమజ్జనం విధుల్లో ఉన్న ఎస్సై రూ.5 లక్షల లంచం తీసుకున్నాడు. అదే సమయంలో ఏసీబీ అధికారులు అక్కడికి రావడం చూసిన ఎస్సై జ్ఞానేందర్? రెడ్డి అక్కడి నుంచి వేగంగా పరుగులు పెట్టాడు. కెమికల్ టెస్టులు చేయించుకోకుండా ఏసీబీ అధికారులను ముప్పుతిప్పలు పెట్టాడు. అనంతరం పూర్తి వివరాలు తెలుసుకున్న అధికారులు ఎస్సై జ్ఞానేందర్ రెడ్డి, సీఐ ఆంజనేయులును అరెస్టు చేశారు.

**సీఐ, ఎస్సై ఇళ్లలోనూ సోదాలు**

ఏసీబీకి పట్టుబడిన కీసర సీఐ ఆంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్‌రెడ్డి ఇళ్లలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. సీఐ ఆంజనేయులు ఇంట్లో రూ.5 లక్షలు, ఎస్సై జ్ఞానేందర్ ఇంట్లో రూ.10 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. పలు స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలనూ స్వాధీనం చేసుకున్నారు.

**బాణాసంచా కాల్చి సంబరాలు**

పలు కేసుల విషయంలో లంచాల పేరుతో తీవ్రంగా వేధించేవారంటూ కీసర, బోగారం ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏసీబీ ట్రాప్‌పై స్పందించిన కొందరు స్థానికులు కీసర పోలీస్ స్టేషన్ ఎదుట బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. పలు కేసుల విషయంలో లంచం డబ్బులు డిమాండ్ చేస్తూ తమను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపిస్తున్నారు. తాజాగా ఈ ఇద్దరు పోలీస్ అధికారులు ఏసీబీకి పట్టుబడటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఏసీబీ వలలో అవినీతి ఆణి'ముత్యం' అక్రమాస్తుల విలువ భారీగా ఉండే అవకాశం.! ఏసీబీ వలలో పోలీస్? తిమింగలం - డీఎస్పీ ఇంట్లో కళ్లు చెదిరే స్థాయిలో ఆస్తులు, నగదు, బంగారం స్వాధీనం

## పట్టభద్రుల ఎన్నికల కోసం గతంలో ఓటున్న వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి సీఈఓ

రాష్ట్రంలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలకు ఈసీ కసరత్తు చేపట్టింది. మహబూబ్‌నగర్-హైదరాబాద్-రంగారెడ్డితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూలు ప్రకటించింది. ఎమ్మెల్సీలు వాణిదేవి, తీన్మార్ మల్లన్న పదవీకాలం మార్చితో ముగియనుండటంతో ఆ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కొత్తగా ఓటర్ల జాబితా తయారు చేయనున్నారు.

**డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా**

ఈనెల 28న పట్టభద్రుల ఓట్ల నమోదు కోసం ఎన్నికల కమిషన్ పబ్లిక్ నోటీసు ఇవ్వనుంది. నవంబరు 6 వరకు ఓటు నమోదు కోసం పట్టభద్రుల నుంచి ఫారం 8 దరఖాస్తులు స్వీకరిస్తారు. నవంబరు 25న రెండు నియోజకవర్గాల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తారు. నవంబరు 25 నుంచి డిసెంబరు 10 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరిస్తారు. డిసెంబరు 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రకటించనుంది. గత జాబితాలో ఓటున్న పట్టభద్రులు కూడా మళ్లీ కొత్తగా ఫారం 8 సమర్పించాల్సిందేనని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో లేదా పోస్టుద్వారా అర్హత ధ్రువీకరణపత్రాలు జతపరిచి ఫారం 8 సమర్పించాలని సీఈవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

## 933 ఎకరాలు ఉన్నట్లు నిరూపిస్తే రాసిస్తాం..

ఆరోపణలు నిజమని తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అసెంబ్లీలో కేసీఆర్ కుటుంబ సభ్యుల భూములపై రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ఇన్నాళ్లు ప్రచారం చేసి.. అసెంబ్లీలో మాత్రం 67 ఎకరాలు ఉన్నట్లు సీఎం చెప్పారని కేటీఆర్ అన్నారు. తప్పుడు ప్రచారం చేసినందుకు రేవంత్‌రెడ్డి కేసీఆర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు 933 ఎకరాల భూమి ఉందని ప్రభుత్వం నిరూపిస్తే ఆ భూములను రాసిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ కుటుంబ ఆస్తులపై పుట్టుపూర్వోత్తరాలతో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. కేసీఆర్ భూస్వామ్య కుటుంబంలో పుట్టారని, తమ తాతకు వందల ఎకరాల భూమి ఉండేదని కేటీఆర్ చెప్పారు.ఇప్పుడు 67 ఎకరాలు ఉండటం తప్పా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో రేవంత్‌రెడ్డి ఆస్తులపైనా కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. తాను అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించుకున్నానని చెబుతున్నా.. రేవంత్‌రెడ్డికి జూబ్లీహిల్స్‌లో ప్యాలెస్ లాంటి ఇల్లు, ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఆయన తమ్ముళ్లు ఏరోస్పేస్ కంపెనీలు ఎలా ఏర్పాటు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## వెలిగిపోతున్న తెలంగాణ భారత దేశానికే దిశానిర్దేశం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు

దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ అమలవుతున్న సమగ్ర ప్రగతి ప్రయాణం, భారతదేశంలోనే తెలంగాణను ఒక ప్రత్యేకమైన ఆదర్శ నమూనాగా నిలబెడుతోంది. ప్రజా సంక్షేమం -- ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోంది. సాధారణంగా సంక్షేమం అంటే కేవలం లబ్ధి చేకూర్చడం మాత్రమే కాదు; పేదవాడి ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే అసలైన సంక్షేమం అని తెలంగాణ ప్రభుత్వం నిరూపిస్తోంది. నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా రాష్ట్రంలో సామాజిక సమానత్వాన్ని సాధిస్తూ, ప్రతి పేదవాడి కడుపునింపుతోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకం ద్వారా వారి ఆర్థిక, సామాజిక స్వేచ్ఛకు పునాది వేసింది. ఇల్లు దాటి రావడానికి సంకోచించిన పరిస్థితుల నుంచి, సమాజంలో స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో అడుగులు వేసేలా మహిళలను తీర్చిదిద్దిన తీరు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేసేలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలను నిర్మించి ఇస్తున్నారు. సామాజిక కుటుంబాలకు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఉచితంగా గృహ విద్యుత్ అందిస్తూ ఊరట కల్పిస్తున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు చేనేత, గీత కార్మికులు వంటి అభాగ్యులందరికీ నెలనెలా భరోసానిస్తూ పింఛన్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోంది. అన్నదాతకు భరోసా... పచ్చబడ్డ పొలాలుగా వ్యవసాయ రంగాన్ని మారుస్తున్నారు. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అన్నదాత ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రైతులపై ఉన్న ఆర్థిక భారాన్ని పూర్తిగా తొలగిస్తూ సకాలంలో రుణమాఫీని అమలు చేసి రైతు కుటుంబాల మోముల్లో చిరునవ్వులు పూయిస్తోంది. పంట సాగుకు ముందుగానే రైతులకు ఆర్థిక సాయం అందజేస్తూ పెట్టుబడి కష్టాలను రైతు భరోసా ద్వారా దూరం చేస్తోంది. వ్యవసాయ రంగానికి నాణ్యమైన నిరంతర విద్యుత్‌తో పాటు సాగునీటి ప్రాజెక్టుల ద్వారా ఎండిపోయిన చేలను పచ్చని పంట పొలాలుగా మారుస్తూ, దేశానికే ధాన్యపు రాశిగా తెలంగాణ రూపాంతరం చెందుతోంది. యువతకు ఉపాధి -- ఐటీ, పరిశ్రమల్లో గ్లోబల్ మార్క్‌ను సృష్టిస్తోంది. హైదరాబాద్ నగరం గ్లోబల్ ఐటీ, బయోటెక్నాలజీ మరియు ఏఐ హబ్‌గా మారి ప్రపంచ దిగ్గజ సంస్థలను విపరీతంగా ఆకర్షిస్తోంది. కేవలం రాజధాని నగరానికే పరిమితం కాకుండా, రాష్ట్రంలోని ఇతర ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా పరిశ్రమలను, ఐటీ సేవలను విస్తరింపజేయడం ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల తలుపులు బార్లా తెరుచుకుంటున్నాయి. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణనిస్తూ, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వృద్ధి రేటులో, తలసరి ఆదాయంలో తెలంగాణ సాధిస్తున్న మైలురాళ్ళు దేశంలోని ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. దిశానిర్దేశం చేస్తున్న ప్రజా పాలన సాగుతోంది. అధికారం కేంద్రీకృతం కాకుండా, సంక్షేమాన్ని ప్రతి ఇంటి ముంగిట చేరుస్తూ, అభివృద్ధి ఫలితాలను సమాజంలోని ఆఖరి వ్యక్తి వరకు పారదర్శకంగా అందిస్తున్న తీరు తెలంగాణ ప్రాశస్త్యాన్ని మరింత పెంచింది. పేదరికాన్ని జయించి, సాంకేతికతను పుణికిపుచ్చుకుంటూ, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందడుగు వేస్తున్న తెలంగాణ వెలుగులు ఈనాడు దేశమంతటా వ్యాపిస్తున్నాయి. అట్టడుగు వర్గాల సంక్షేమాన్ని, అత్యాధునిక అభివృద్ధిని జోడెడ్లుగా చేసుకుని రాబోయే రోజుల్లో భారత్ సాధించబోయే మహోన్నత ప్రగతికి వెలిగిపోతున్న తెలంగాణ నిజమైన చుక్కాని కాబోతోంది.

# 2004 అఫిడవిట్‌లో ఒక్క ఎకరం లేదు..

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భూముల వ్యవహారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2004 కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో తనకు ఒక్క ఎకరం భూమి కూడా లేదని కేసీఆర్ పేర్కొన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల భూస్వామ్య కుటుంబంలో జన్మించారంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ స్వయంగా సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లను గతంలో ఎక్స్‌లో పంచుకున్న పొంగులేటి.. తెలంగాణ ఉద్యమ కాలంలో, ఆ తర్వాత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆయన ఆస్తులు భారీగా పెరిగాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల అఫిడవిట్లే స్పష్టం చేస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలితే.. కేసీఆర్ కుటుంబానికి మాత్రం లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయని పొంగులేటి ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు, పేదలు, దళితులకు చెందిన అసైన్డ్ భూములను దోచుకోవడం వల్లే ఈ ఆస్తులు వచ్చాయా అని నిలదీశారు. అయితే ఇవన్నీ ఆరోపణలేనని, వాటిపై సంబంధిత ఆధారాలు లేదా అధికారిక నిర్ధారణను పొంగులేటి తన పోస్టులో వెల్లడించలేదు. ఉద్యమకారుల త్యాగాల పునాదులపై కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు కూడబెట్టుకుందని పొంగులేటి ఆరోపించారు. కేసీఆర్‌కు పుట్టుకతోనే వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ చెబుతున్నారని, మరి 2004 ఎన్నికల అఫిడవిట్‌లో ఆ వివరాలు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పులు రాశారా? లేక ప్రజలకు తప్పుడు సమాచారం చెబుతున్నారా? అని కేటీఆర్‌ను పొంగులేటి నిలదీశారు.

## చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. తెలంగాణలో రజాకార్లు జరిపిన నరమేధం, ఘోరాలను గత పాలకులు చరిత్ర పుటల నుంచి తొక్కిపెట్టారని మండిపడ్డారు. చరిత్రను ఎంత దాచాలని చూసినా సత్యం దాగిపోదని స్పష్టం చేశారు. ఎంఐఎంకు భయపడే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడానికి వెనుకాడాయని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి సైతం ఎంఐఎంకు అనుకూలంగా ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాం పాలకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొగడటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఈ తరహా ఓటు బ్యాంక్ రాజకీయాలకు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## సెప్టెంబరు 17 చరిత్రకు మతం రంగు పులిమే ప్రయత్నం జరుగుతోంది

తెలంగాణ విలీన పోరాట యోధుల స్ఫూర్తితో రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అరాచక శక్తులను గద్దె దించుతామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ పౌరుషానికి, పోరాట పటిమకు, త్యాగాల చరిత్రకు నిదర్శనమన్నారు. అయితే ఈ చారిత్రక రోజును కాంగ్రెస్, బీజేపీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ విలీనానికి స్టేట్ కాంగ్రెస్ పోరాటమే కారణమని సీఎం చెబుతున్నారని, అది వాస్తవం కాదని కవిత అన్నారు. సంస్థానాల్లో పోరాటం చేయడం తమ విధానం కాదని అప్పట్లో మహాత్మా గాంధీ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. నిజాం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన 10 లక్షల ఎకరాల భూమిని భారత యూనియన్‌లో విలీనం తర్వాత కాంగ్రెస్ తిరిగి జమీందార్లకు అప్పగించిందని ఆరోపించారు. బీజేపీ తీరుపైనా కవిత మండిపడ్డారు. ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా ఆనాటి చరిత్రకు మతం రంగు పులిమేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆ పోరాటం జరిగిన సమయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉనికిలోనే లేవని అన్నారు. జాగీర్దార్లు, జమీందార్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా మతాలకు అతీతంగా ప్రజలే స్వచ్ఛందంగా పోరాటం చేశారని కవిత తెలిపారు. వట్టికోట ఆళ్వార్ స్వామి, సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణరెడ్డి వంటి వారు సైకిళ్లపై తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తుచేశారు.

## తెలంగాణ పోలీస్ నియామక పరీక్షల తేదీలు ఇవే!

తెలంగాణలో పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న లక్షలాది మంది నిరుద్యోగులకు కీలకమైన ప్రకటన వెలువడింది. ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రాథమిక రాత పరీక్ష (ప్రిలిమినరీ) తేదీలను తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి ఖరారు చేసింది. ఈ వివరాలను టీఎస్ఎల్ పీఆర్బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం, ఎస్ఐ పోస్టులకు 2026 నవంబర్ 2న, కానిస్టేబుల్ పోస్టులకు 2026 డిసెంబర్ 20న ప్రిలిమినరీ రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ , అగ్నిమాపక, జైళ్ల శాఖల పరిధిలో మొత్తం 7,437 పోస్టుల భర్తీకి ఈ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

**పోస్టులకు భారీ స్పందన**

ఈ ఉద్యోగాలకు రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 16 వరకు కేవలం 28 రోజుల వ్యవధిలో మొత్తం 5,77,064 దరఖాస్తులు అందినట్లు బోర్డు వెల్లడించింది. ఇందులో ఎస్ఐ పోస్టులకు 1,60,756 మంది, కానిస్టేబుల్ పోస్టులకు 3,89,356 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. సగటున ఒక్కో అభ్యర్థి 1.34 పోస్టులకు దరఖాస్తు చేసినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దరఖాస్తుదారుల్లో 74.66 శాతం పురుషులు, 25.33 శాతం మహిళలు ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా చూస్తే బీసీ అభ్యర్థులు 49.19 శాతం, ఎస్సీ/ఎస్టీలు 43.60 శాతం, ఓసీలు 7.20 శాతం చొప్పున ఉన్నారు.

**పరీక్షల నిర్వహణ, ఇతర వివరాలు**

పరీక్షల నిర్వహణకు బోర్డు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షను పాత 10 జిల్లాల కేంద్రాల్లో, కానిస్టేబుల్ పరీక్షను 15 నుంచి 18 ప్రాంతాల్లో నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# ఆధ్యాత్మిక భావంతో అట్టహాసంగా యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం నిర్వహణ

**-జిల్లా కలెక్టర్‌తో కలిసి విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్17 ( తెలంగాణ పత్రిక )



సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, డిసిపి రాంరెడ్డి లతో కలిసి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రాచీన కాలం నుంచి తమ నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతతో సమాజ అభివృద్ధికి విశ్వకర్మలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విరాట్ విశ్వకర్మను దైవస్వరూపంగా భావిస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రాచీన కాలం నుంచే విశ్వకర్మలు తమ అద్భుతమైన నైపుణ్యంతో కళలు, వృత్తులు, నిర్మాణ రంగాలకు విశిష్ట సేవలు అందించారని తెలిపారు. వారి నైపుణ్యం, కృషి, సేవలను భావితరాలకు తెలియజేసేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయన్నారు.

**విశ్వకర్మ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ,**
విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 19వ వార్డులో మున్సిపల్ కమిషనర్,చైర్‌పర్సన్ క్షేత్రస్థాయి పర్యటన

**-చెత్త సేకరణ,రోడ్ల పరిశుభ్రత, డ్రైనేజీల పరిశీలన.**
**-పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం..**
**కౌన్సిలర్ ఏనుగుల లావణ్య రాజేందర్**

జగిత్యాల పట్టణం, తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 17:



జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ క్షేత్రస్థాయిలో పర్యటించి వార్డులో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ఇంటింటికీ చెత్త సేకరణ, రోడ్ల పరిశుభ్రత, డ్రైనేజీలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. పారిశుధ్య కార్మికుల పనితీరును కూడా పరిశీలించి, వార్డులో ఎక్కడా చెత్త పేరుకు పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి.. కమిషనర్ సత్య ప్రణవ్.**
ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ మాట్లాడుతూ,19వ వార్డులో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. వార్డులో ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ చేపట్టడంతో పాటు రోడ్లు, డ్రైనేజీలు,ఖాళీ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. వర్షాకాలంలో డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,మురుగునీరు రోడ్లపైకి రాకుండా డ్రైనేజీలను నిరంతరం పరిశీలించాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య సిబ్బంది విధులకు క్రమం తప్పకుండా హాజరై తమకు కేటాయించిన ప్రాంతాల్లో పనులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వార్డులో పారిశుధ్య సమస్యలు తమ దృష్టికి వస్తే వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ సత్య ప్రణవ్ పేర్కొన్నారు.

**పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం..!**
ఈ సందర్భంగా 19వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఏనుగుల లావణ్య రాజేందర్ మాట్లాడుతూ, వార్డును పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.ప్రతి ఇంటి నుంచి చెత్తను మున్సిపల్ సిబ్బందికి అందించాలని, రోడ్లపై, డ్రైనేజీల్లో చెత్త వేయకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన వాతావరణంతోనే ప్రజలకు ఆరోగ్యం, ఆహ్లాదకరమైన జీవనం, సాధ్యమవుతుందని తెలిపారు.వార్డులో పారిశుధ్య సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కౌన్సిలర్ ఏనుగుల లావణ్య రాజేందర్ పేర్కొన్నారు.

**పారిశుధ్యంపై నిరంతర పర్యవేక్షణ..!**
ప్రతి ప్రాంతంలో క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**-బిసేవా సంకల్ప్ అభియాన్- కార్యక్రమం**

పెద్దపల్లి, ప్రతినిధిసెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక )





పెద్దపల్లి జిల్లా కేంద్రం జెండా చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమశీ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాబీజేపీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జీ దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణా విమోచన దినోత్సవం గురించి మాట్లాడుతూ సెప్టెంబర్ 17తెలంగాణ చరిత్రలో మరచిపోలేని విమోచన దినం!నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటానికి ఇది విజయచిహ్నం. ఎందరో అమరుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది.1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాస్వామ్య ప్రస్థానంలోకి అడుగుపెట్టింది. సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన ఆపరేషన్ పోలో తర్వాత హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది.ఈ చారిత్రక పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను ప్రతి తెలంగాణ బిడ్డ స్మరించుకోవాలి.విమోచన చరిత్రను రాజకీయాలకు అతీతంగా భావితరాలకు అందించాలి. తెలంగాణ నేలపై స్వేచ్ఛ, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య విలువలు మరింత బలపడాలి. సెప్టెంబర్ 17 మనకు స్వేచ్ఛ విలువను, త్యాగాల గొప్పతనాన్ని గుర్తుచేసే రోజు. వీరుల త్యాగాలకు జోహార్లు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు! తెలిపారు.అలాగే భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్ర మోడీ 25 సంవత్సరాలప్రజాసేవ ఆశీర్వాద దీపం ని ప్రతి ఒక్కరు వెలిగించాలి అని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కడారి అశోక్ రావు, పల్లె సదానందం రామ్ సింగ్ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, కారంగుల శ్రీనివాస్, కోప్పుల మహేష్, కూకట్ల నాగరాజు, సేవా సంకల్ప జిల్లా కన్వీనర్ ఊషణ అన్వేష్ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు జిల్లా పట్టణ, మండల పట్టణ ధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# త్యాగాల స్ఫూర్తితో సమైక్యతను కాపాడుకుందాం

**-సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చాకచక్యంతో సంస్థానాల విలీనం**
**-జాతీయ సమైక్యతా దినోత్సవంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి**

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక 17) సెప్టెంబర్



భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ దేశ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్‌లోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయం ప్రాంగణంలో గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, పార్టీ జెండాను కూడా ఎగరవేశారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాచరిక పాలన నుంచి తెలంగాణ ప్రజాస్వామిక వ్యవస్థలోకి అడుగుపెట్టిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఆనాడు తెలంగాణ సమాజం సాగించిన పోరాటం, యోధుల త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.సమైక్యత అంటే సరిహద్దులు కలవడం మాత్రమే కాదు.. మనసులు కలవడం అని అన్నారు. ప్రజల మధ్య ఐక్యత, విభిన్న సంస్కృతుల మధ్య సామరస్యం, పరస్పర గౌరవం కొనసాగినప్పుడే దేశ సమైక్యత మరింత బలపడుతుందని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ చాటిన సామరస్య విలువలు, జవహర్‌లాల్ నెహ్రూ కల్పించిన విశ్వాసం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాదుకొల్పిన మతాతీత దేశభక్తి, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చాకచక్యంతో సంస్థానాల విలీనం జరిగి దేశం ఏకీకృతమైందని వివరించారు. ఆనాటి మహనీయుల స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు, కౌన్సిలర్ జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్లు అంకం చంద్రకళ, మెంగాని విజయలక్ష్మి భీమరి కిషోర్, మాయ మల్లేశం, మెదక్ ఒ హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎం. అంజగౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు,మాజీ సర్పంచ్ లు , మెదక్ పట్టణ,మండల నాయకులు,బిఆర్ఎస్వి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



జగిత్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ చలిగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం స్వీకరించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నారాయణ రెడ్డి మాట్లాడుతు అధికారులు సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ రైతులకు అందుబాటులో ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గం డైరెక్టర్స్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సూపరిండెండెంట్ అఫ్ ఇంజనీర్స్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



జగిత్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా సూపరిండెండెంట్ అఫ్ ఇంజనీర్స్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సూపరిండెంట్ ఆఫ ఇంజనీర్ బి. సుదర్శనం జాతీయ జెండా విష్కరణ చేశారు. తెలంగాణ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఎస్ఈ సుదర్శనం మాట్లాడుతు విద్యుత్‌ను రైతులు సకాలంలో ఉపయోగించుకోవాలని వినియోగదారులు విద్యుత్‌ను ఆదా చేసుకోవాలని సూచించారు. విద్యుత్ అధికారులు అందుబాటులో ఉంటు ఎప్పటికప్పుడు పనిలో నిమగ్నం కావాలని అధికారులకు సూచించారు. ఈ వేడుకల్లో డిఈ (టెక్నికల్) గంగారాం ఏడిఈ జవహర్ నాయక్ ఏఈలు విద్యుత్ అధికారులు సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రత్యేక అవసరాలు కలిగిన బాలలకు శిక్షణ శిబిరం

**-ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**-మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో ఈనెల 18న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల విద్య నైపుణ్యాభివృద్ధికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.18 ఏళ్ల లోపు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ దివ్యాంగత్వం ధృవీకరణ పత్రం దివ్యంగాత్వం స్పష్టంగా కనిపించేలా పాస్పోర్టు సైజులో ఫోటోలు తీసుకురావాలని సూచించారు.ధ్రువీకరణ పత్రం లేని విద్యార్థులు ప్రభుత్వ వైద్యుడు జారీచేసిన ధృవీకరణ పత్రము లేదా సంబంధిత మండల విద్యాధికారి జారీచేసిన ధృవీకరణను తీసుకురావాలని తెలిపారు. ఆదాయ ధ్రువీకరణ పత్రము రేషన్ కార్డు ఆధార్ కార్డు తదితర అవసరమైన పత్రాలతో శిబిరానికి హాజరు కావాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న ప్రతి విద్యార్థికి సమాన విద్య అవకాశాలు, అవసరమైన శిక్షణ నైపుణ్య అభివృద్ధిని అందించడమే ఈ శిబిరం ముఖ్య లక్ష్యం అని మండల విద్యాధికారి పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని గుర్తించి తమ పిల్లలను శిబిరానికి తీసుకురావాలని కోరారు.

# సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో వైభవంగా ప్రజాపాలన దినోత్సవం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్,17, తెలంగాణ పత్రిక.





తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు బలగాల గౌరవ వందనం స్వీకరించారు. ప్రజాపాలన దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజలకు, పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్ఐలు, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

మంగపేట,సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక)



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న హవారా ప్రసాద్‌పై ప్రభుత్వం, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగపేట అంబేద్కర్ సంఘం వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.గత కొంతకాలంగా హవారా ప్రసాద్ పేరుతో సోషల్ మీడియాలో అంబేద్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు ప్రచారంలో ఉన్నాయని, ప్రస్తుతం అంబేద్కర్ "కల్పిత నాయకుడు" అంటూ 736 పేజీల పుస్తకాన్ని రచించి ఈ నెల 18న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పగిడిపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.గతంలోనూ అంబేద్కర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, అందుకు సంబంధించి చట్టపరమైన చర్యలు ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ మళ్లీ అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని, ఆయన కృషిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి, సామాజిక న్యాయం, సమానత్వం, పౌర హక్కుల కోసం జీవితాంతం కృషి చేశారని వెంకటేశ్వర్లు గుర్తుచేశారు. అంబేద్కర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం, రాజ్యాంగ విలువలను కించపరిచే విధంగా వ్యవహరించడం సమాజంలో ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందన్నారు.సంబంధిత పుస్తకంలోని అంశాలను చట్టపరంగా పరిశీలించి, చట్టవిరుద్ధమైన అంశాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# నిబంధనలు అతిక్రమించి డీజే లు పెడితే కఠిన చర్యలు

- ఎస్సై రాజేష్

తెలంగాణ పత్రిక/దమ్మపేట(సెప్టెంబర్ 17)





దమ్మపేట మండలంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో, శాంతి యుతంగా జరుపుకోవాలని గురువారం పోలీస్ స్టేషన్ లో డీజే యాజమాన్య నిర్వాహకులను పిలిపించి ఏర్పాటు చేసిన సమావేశంలో డీజే లకు పర్మిషన్ లేదు అని మా అనుమతి లేకుండా ఉత్సవాల్లో డీజే లను పెడితే వాహనంతో సహా సీజ్ చేస్తాం అని ఎస్.ఐ రాజేష్ నిర్వాహకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి వేడుకలకైనా పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్ లు ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. డీజేల నుంచి వచ్చే అధిక శబ్దం వలన తీవ్రమైన శబ్దం వల్ల మానసిక ఒత్తిడి పెరిగి రక్తపోటు అమాంతం పెరిగి ఆసుపత్రిలో చేరిన వారి సంఖ్య పెరిగింది అని 100 డయల్ చేసే వారి సంఖ్య పెరిగింది అని, వృద్ధులు, చిన్నారులు, గుండె జబ్బులు ఉన్నవారికి తీవ్ర ఇబ్బందులు గురు అవుతున్నారు అని. ఇటీవల కాలంలో డీజే శబ్దాల వల్ల పలువురు గుండెపోటుకు గురవుతున్న ఘటనలు పెరుగుతున్నాయన్నారు. నిబంధనలను అతిక్రమించి ప్రవర్తిస్తే దానికి పూర్తి బాధ్యత డీజే యజమానులు, నిర్వాహకులదేనని ఆయన స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మేము అనుమతులు ఇవ్వము ఎవరైనా డీ.జే పెట్టినట్లు తెలిస్తే ప్రజలు 100 డయల్ చేస్తే మేము డీజే వాహనాలతో సహా సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం అని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్.ఐ బాలస్వామి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రామారావు ఉన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం కాదు

-తెలంగాణ విమోచన దినోత్సవం
-బీజేపీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి

ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):



సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా కాకుండా తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి, అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ నిజాం, రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటాన్ని, అమరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందుపరచడంతో పాటు యువతకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం,అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం







-ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి
-2,46,981 బీపీఎల్ కుటుంబాల్లోని 7.18 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ
-1,40,116 కుటుంబాలకు గృహజ్యోతి ఉచిత విద్యుత్ -- రూ.141.64 కోట్ల సబ్సిడీ
-5,982 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.135 కోట్ల ఆర్థిక సహాయం
-48,188 మందికి ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్రచికిత్సలు -- రూ.120.56 కోట్ల లబ్ధి
-రూ.82 కోట్లతో నాలుగు వరుసల పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు
-ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే
-చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 17 ( తెలంగాణ పత్రిక )

ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుందని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, పారదర్శక పాలనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పెద్దపల్లి ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం జాతీయ గీతం, వందేమాతరంఆలాపనతో ప్రారంభమైంది. అనంతరం ప్రభుత్వ విప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ బలోపేతం, యువతకు ఉద్యోగాలు--నైపుణ్య శిక్షణ, విద్యా--వైద్య రంగాల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు. పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తూ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి ప్రతి వర్గం అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు.

**సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా**

జిల్లాలో 2,46,981 బీపీఎల్ కుటుంబాల్లోని 7.18 లక్షల మందికి 410 చౌకధరల దుకాణాల ద్వారా ప్రతి నెల 4,548 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ.14 కోట్ల సబ్సిడీతో 4.74 లక్షల సిలిండర్లను 1.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ.500కే అందించామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడం ద్వారా రూ.245.27 కోట్లను ఆదా చేసుకున్నారని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,40,116 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఇప్పటివరకు రూ.141.64 కోట్ల సబ్సిడీ అందించామని వివరించారు.

**ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం**

ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో జిల్లాకు మంజూరైన 7,199 ఇళ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇళ్ల నిర్మాణాల పురోగతి ఆధారంగా ఇప్పటివరకు 5,982 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.135 కోట్ల ఆర్థిక సహాయం జమ చేశామని చెప్పారు.

**రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత**

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు తెలిపారు. వ్యవసాయ రంగానికి 75,257 కనెక్షన్ల ద్వారా 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ ఏటా రూ.101 కోట్ల సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు.ఆయిల్‌పామ్ విస్తరణలో భాగంగా ప్రస్తుత సంవత్సరం 571 ఎకరాల్లో పంటను విస్తరించామని, మొదటి సంవత్సరం తోటల ఏర్పాటుకు రూ.86.79 లక్షలు, 2, 3, 4వ సంవత్సరాల నిర్వహణకు 2,173 ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటకు రూ.91.27 లక్షలు, తెలంగాణ సూక్ష్మ నీటి సేద్య పథకం కింద 567 ఎకరాలకు రూ.1.33 కోట్ల రాయితీ అందించామని వివరించారు.

**విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ఉచిత అల్పాహారం**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ఉచిత అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇందులో భాగంగా మంథనిలో రూ.7.50 కోట్ల వ్యయంతో కేంద్రీకృత వంటశాలను ఏర్పాటు చేసి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారని చెప్పారు.హరే రామ ట్రస్టు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వంటశాల ద్వారా 694 ప్రభుత్వ పాఠశాలలు, 17 జూనియర్ కళాశాలల్లోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువుపై మరింత దృష్టి సారించేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు.పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహిస్తూ నంది మేడారంలో రూ.51.28 కోట్లతో 7,682 కిలోవాట్ల సోలార్ మోడల్ ప్రాజెక్టు, పీఎం సూర్య ఘర్ ద్వారా 1,517 సోలార్ కనెక్షన్లు, పీఎం--కుసుమ్ ద్వారా 9.50 మెగావాట్ల ప్రాజెక్టులకు చర్యలు చేపట్టామని ప్రభుత్వ విప్ తెలిపారు.

**వైద్య రంగంలో మెరుగైన సేవలు**

ఆరోగ్యశ్రీ ద్వారా 48,188 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.120.56 కోట్ల లబ్ధి చేకూర్చామని ప్రభుత్వ విప్ తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల్లో 100 శాతం లక్ష్యాన్ని సాధించామని చెప్పారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 4,969 మంది మహిళలకు, అసంక్రామిక వ్యాధుల స్క్రీనింగ్‌లో 3.01 లక్షల మందికి పరీక్షలు నిర్వహించామని తెలిపారు.108, 102 సేవల ద్వారా 24 వేల మందికి పైగా అత్యవసర రవాణా సేవలు అందించామని చెప్పారు.

**మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట**

గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ హ్యామ్ మొదటి దశలో సుమారు 141 కిలోమీటర్ల మేర 44 రహదారి పనులు చేపడుతోందని ప్రభుత్వ విప్ తెలిపారు. రూ.5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశామని చెప్పారు.

**పెద్దపల్లి ప్రజల చిరకాల కల బస్ డిపో**

పెద్దపల్లి ప్రజల దశాబ్దాల కల అయిన ఆర్టీసీ బస్ డిపోను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ప్రభుత్వ విప్ అన్నారు. బస్ డిపో నిర్మాణానికి ఆర్టీసీ రూ.8.40 కోట్లు మంజూరు చేసిందని, పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలోనే నిర్మాణాన్ని పూర్తి చేసి పెద్దపల్లి ప్రజలకు బస్ డిపోను అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు.

**రూ.82 కోట్లతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు**

పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి రూ.82 కోట్లు మంజూరు చేశారని ప్రభుత్వ విప్ తెలిపారు. నాలుగు వరుసలుగా, సెంట్రల్ లైటింగ్‌తో నిర్మించనున్న ఈ బైపాస్ రోడ్డు పట్టణ ట్రాఫిక్ రద్దీని తగ్గించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించనుందని చెప్పారు.

**పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊతం**

పెద్దపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తూ టీజీఐపాస్ ద్వారా 31 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి రూ.17.75 కోట్ల పెట్టుబడులతో 346 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేశామని ప్రభుత్వ విప్ తెలిపారు.టీ--ఐడియా, టీ--ప్రైడ్ పథకాల కింద 24 పరిశ్రమలకు రూ.4.49 కోట్ల సబ్సిడీ, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా 29 యూనిట్లకు రూ.1.19 కోట్ల సబ్సిడీ అందించామని చెప్పారు.మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు మంథని మండలంలో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్లగ్ అండ్ ప్లే గార్మెంటింగ్ యూనిట్ల కోసం కేటాయించామని తెలిపారు. డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృషితో కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో పెద్దపల్లి జిల్లాకు వచ్చిందని ప్రభుత్వ విప్ తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించామని చెప్పారు. ఈ పరిశ్రమతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పెద్దపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి కీలకంగా మారనుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.శ్రీరాములు, డీసీపీ రాంరెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, ఆర్డీఓ బి. గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, ఏసిపి జి. కృష్ణ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఉద్యోగార్థులకు ఉచిత కోచింగ్ కోసం స్క్రీనింగ్ టెస్ట్

-20న ఉదయం 10 గంటల నుంచి పరీక్ష..
అభ్యర్థులు గూగుల్ ఫామ్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి
-సీఐ జి బాబులాల్

ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):




పోలీసు శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించేందుకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఆత్మకూరు సీఐ జి.బాబులాల్ తెలిపారు. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన పోలీసు ఉద్యోగార్థులకు ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ల సహకారంతో ఈ ఉచిత కోచింగ్ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా గూగుల్ ఫామ్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

**పరీక్ష కేంద్రాలు:**

వరంగల్ -- సీకేఎం కళాశాల, దేశాయిపేటద,హనుమకొండ -- ఎస్‌వీఎస్ కళాశాల, రామారం,జనగామ -- సీజేఐటీ ఇంజినీరింగ్ కళాశాల, యశ్వంతపూర్ క్రాస్ రోడ్,పరకాల -- ప్రభుత్వ జూనియర్ కళాశాల,నర్సంపేట -- బిట్స్ కళాశాల, లక్నేపల్లి,అభ్యర్థులు పరీక్షకు సంబంధించిన వివరాలను తెలుసుకుని, సమయానికి తమకు కేటాయించిన కేంద్రానికి హాజరు కావాలని సీఐ సూచించారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



-ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్

-పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ విప్

-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్,17, తెలంగాణ పత్రిక.

ప్రజా పాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం ఆవరణలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఎగుర వేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె పాల్గొన్నారు.అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై వివరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 78 సంవత్సరాలు పూర్తి చేసుకుని 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విచ్చేసిన అందరికీ స్వాగతం. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నది. ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్లుప్తంగా మీ ముందు ఉంచుతున్నాను.ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కింద జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చడం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన పనుల ప్రణాళికలు రూపొందించడంలో ప్రజలను భాగస్వామ్యులు చేయడం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్ర స్థాయిలో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లాలో మార్చి 6వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడం జరిగింది.శరవేగంగా రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి:వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీకి ఇప్పటిదాకా 390 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. మూలవాగుపై ఉన్న బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు 47 కోట్ల 86 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయి. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులు 111 కోట్ల 25 లక్షలతో చేపట్టగా వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం 99 కోట్ల 40 లక్షల రూపాయలను అదనంగా మంజూరు చేసింది. 12 కోట్ల రూపాయలతో చేపట్టిన గుడి చెరువు బండ్ పార్కును ఇటీవలే ప్రారంభించుకోవడం జరిగింది. 40 అడుగుల ఆది శివుని విగ్రహం ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుతుంది.బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయి. గుడి చెరువులో బోటింగ్ కోసం 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు కాగా, టెండర్ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. నాంపెల్లి గుట్టపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సహకారంతో ఎయిర్ క్రాఫ్ట్ ఏర్పాటు చేసే పనులు జరుగుతున్నాయి. రాజన్న ఆలయ గోశాల నిర్మాణానికి వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లిలో 40 ఎకరాల భూమి కేటాయించడం జరిగింది. భీమేశ్వర స్వామి ఆలయం 6 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులు చేయించడం జరిగింది.ఇందిరా మహిళా శక్తి :మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ఇందిరా మహిళా శక్తిలో భాగంగా డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకుఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 1 వేయి 563 సంఘాలకు 187కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు ఇవ్వడం జరిగింది. స్త్రీనిధి ద్వారా ఇప్పటిదాకా రూ.20 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. చేయూత పింఛన్ల ద్వారా జిల్లాలో 1 లక్షా 13 వేల 375 మంది పింఛన్ దారులకు ప్రతి నెలా రూ.24 కోట్ల 40 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటివరకు 41 కోట్ల స్త్రీనిధి రుణాలతో 1 వేయి 984 యూనిట్లను గ్రౌండింగ్ చేయడం జరిగింది.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లోని విద్యార్థులకు ఇప్పటివరకు 50 వేల 745 యూనిఫాంలు కుట్టించి అందజేయడం జరిగింది.జిల్లా కేంద్రంలో 5 కోట్ల రూపాయలతో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి జిల్లా సమాఖ్య భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంది.వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతి నిండా పని :జిల్లాలోని వస్త్ర పరిశ్రమ కార్మికులు, అనుబంధ రంగాల కార్మికులకు ప్రజా ప్రభుత్వం చేతి నిండా పని కల్పించడంతో పాటు భరోసా కల్పించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతుంది. రాష్ట్రంలోని మహిళలకు కానుకగా పంపిణీ చేసేందుకు 6 కోట్ల 86 లక్షల మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల వస్త్రోత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల మరమగ్గాలకు 2025లో కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం ఇందిరా మహిళా శక్తి చీరల వస్త్రోత్పత్తి ఆర్డర్ మొదటి విడతగా 4 కోట్ల 70 లక్షల మీటర్ల ఆర్డర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 133 మ్యాక్స్ సంఘాలకు కేటాయించడం జరిగింది. దీని ద్వారా 6 వేల మంది కార్మికులకు ఉపాధి కలుగుతుంది. స్కూల్ యూనిఫాం కోసం 30 లక్షల 31 వేల మీటర్ల వస్త్రాన్ని మ్యాక్స్ సంఘాల ద్వారా కొనుగోలు చేయడం జరిగింది. నేతన్నకు పొదుపు పథకం కింద జిల్లాలోని 4 వేల 963 మంది మరమగ్గాల కార్మికులకు 12 కోట్ల 40 లక్షల రూపాయలను ప్రభుత్వ వాటా కింద విడుదల చేయడం జరిగింది. జిల్లాలోని 5 వేల 534 మరమగ్గాల, అనుబంధ రంగాల కార్మికులకు ప్రతి నెలా వాటా జమచేయడం జరుగుతుంది.ఇందులో 214 చేనేత, అనుబంధ కార్మికులను నమోదు చేయడం జరిగింది. దీనికి గానూ ప్రభుత్వ వాటా కింద 2 కోట్ల 98 లక్షల రూపాయలు ప్రతి నెలా జమ చేయడం జరుగుతుంది. వేములవాడలో 50 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన యారన్ డిపో ద్వారా 90 శాతం క్రెడిట్ పై నూలును ఇవ్వడం జరుగుతుంది. నేతన్న భద్రత పథకం కింద 5 వేల 864 మంది మరమగ్గాల కార్మికులు, 214 మంది చేనేత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించడం జరిగింది. ఇప్పటివరకు అకాల మరణం చెందిన మరమగ్గాల, చేనేత రంగాలకు సంబంధించిన 132 మంది కార్మిక కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున 6 కోట్ల 60 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది.చేనేత కార్మికులకు వేతన ప్రోత్సాహం కింద జియో ట్యాగ్ అయిన మగ్గాల నుంచి నిర్దిష్ట ఉత్పత్తి ప్రమాణాల ఆధారంగా మొదటి మూడు నెలల్లో 109 మంది చేనేత కార్మికులు 4 వేల 500 చొప్పున, 105 మంది అనుబంధ కార్మికులు పదిహేను వందల రూపాయల చొప్పున మొత్తం 6 లక్షల 48 వేల రూపాయల ప్రయోజనం పొందారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రగుడు జంక్షన్ వద్ద 3 కోట్ల 10 లక్షల రూపాయలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వైభవాన్ని చాటేలా వస్త్ర తయారీలో వివిధ దశలు వివరిస్తూ.. ప్రతిమలు,జోటా నమూనాతో చేపట్టిన జంక్షన్ సుందరీకరణ పనులు ప్రారంభించుకోవడం జరిగింది.పేదల ఆహార భద్రతకు భరోసా:పీడీఎస్ వ్యవస్థ పేదల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం సన్న బియ్యంపంపిణీని విజయవంతంగా కొనసాగిస్తున్నది. 5 లక్షల 77 వేల 547 మందికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతున్నది.నూతన రేషన్ కార్డులు:జిల్లాలో కొత్తగా 24 వేల 643 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. 1 లక్ష 95 వేల 915 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి నెలా 3 వేల 737 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం లబ్దిదారులకు అందించడం జరుగుతున్నది.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 4 వేల 58 కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో 11 కోట్ల 51 లక్షల రూపాయల సబ్సిడీ సొమ్ము జమ చేయడం జరిగింది.రైతు రుణమాఫీ:రైతు భరోసా కింద ఈ వానాకాలం సీజన్లో 1 లక్ష 27 వేల 884 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో మొత్తం రూ.149 కోట్ల 32 లక్షల రూపాయలను జమ చేయడం జరిగింది.46 వేల 492 మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున 370 కోట్ల 75లక్షల రుణ మాఫీ చేశాము. ప్రకృతి వ్యవసాయం కింద 2 వేల మంది రైతులను ఎంపిక చేసుకొని జిల్లాలోని 16 క్లస్టర్లలో ప్రకృతి వ్యవసాయం చేయించడం జరుగుతున్నది. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 3 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగింది. వేములవాడలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం తాత్కాలికంగా ప్రారంభించి, రైతులకు సేవలు అందించడం జరుగుతుంది. అలాగే శాశ్వత భవన నిర్మాణానికి వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లిలో 40 ఎకరాల స్థలం కేటాయించడం జరిగింది.నీటి పారుదల.. పనుల్లో పురోగతి:జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు, చెరువులు, ఇతర నీటి పారుదల పనులు పురోగతిలో ఉన్నాయి. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ స్టేజీ-2 ఫేస్-1 లో రుద్రంగి చెరువు (కలికోట సూరమ్మ చెరువు) అలాగే మర్రిపల్లి చెరువుల యొక్క నీటి నిల్వ సామర్థ్యం పెంచే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రుద్రంగి చెరువు అలుగు పనులు పూర్తయ్యాయి. మట్టికట్ట, తూముల పనులు అలాగే మర్రిపల్లి చెరువు కట్ట పనులు అభివృద్ధి దశలో ఉన్నాయి. కెనాల్ నెట్వర్క్ ప్యాకేజ్-2 కలికోట సూరమ్మ చెరువు క్రింద 43 వేల 100 ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల సర్వే పూర్తి కాగా, భూ సేకరణ పనులు పురోగతిలో ఉన్నాయి. దీని ద్వారా జిల్లాలోని 4 వేల 200 ఎకరాల ఆయకట్టు సాగులోకి రానుంది. కెనాల్ నెట్వర్క్ ప్యాకేజ్-3 కింద జిల్లాలో 18 వేల 292 ఎకరాలకు సాగునీరు అందుతుంది. గ్రామీణ వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా "ప్రగతి ప్రణాళిక" కింద సుమారు 100 చెరువులలో పూడిక తొలగింపు పూర్తయింది.ఇందిరమ్మ ఇండ్లు:అర్హులైన వారిసొంతింటి





కలనుఇందిరమ్మ ఇండ్ల పథకం కింద సాకారం చేయడం జరుగుతుంది.జిల్లాలో 7 వేల 88 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా,ఇప్పటివరకు 3 వేల 797 గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయి. మిగితావి వివిధ దశల్లో ఉన్నాయి.ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకుంటున్న లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఆర్థిక సహాయం జమ చేస్తున్నది. ప్రతి మండల కేంద్రంలో లబ్దిదారుల అవగాహన కొరకు నమూనా గృహాలు ఒక్కోటి 400 చదరపు అడుగుల్లో 5 లక్షల రూపాయలతో జిల్లాలో మొత్తం 11 గృహాలు కూడా పూర్తి అయ్యాయి.మహాలక్ష్మీ పథకం:జిల్లాలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు 184 కోట్ల 85లక్షల రూపాయల విలువైన 457 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేశారు.విధి నిర్వహణతో పాటు, వివిధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారు.గృహజ్యోతి పథకం:ఈ పథకం ద్వారా మార్చి 2024 నుంచి 28 లక్షల 79 వేల జీరో కరెంట్ బిల్లులు జారీ చేసి, రూ. 113 కోట్ల లబ్ది చేకూర్చాము. ఈ ఏడాది 1 వేయి 838 కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అందించాము. 4 వేల 448 పవర్ లూమ్ లబ్దిదారులు సబ్సిడీ ప్రయోజనంపొందుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లపైవిద్యుత్ లైన్ల మార్పిడి కింద ఇప్పటివరకు 36 పనులు పూర్తి చేశాము.వైద్యారోగ్య శాఖ :జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ ఏడాది ఇప్పటివరకు 1వేయి948 ప్రసవాలు చేయడం జరిగింది.ఆరోగ్యశ్రీ కింద 4 వేల 692 మంది రోగులురూ.14 కోట్ల విలువైన ఆపరేషన్లు, ఇతర వైద్య సేవలు పొందడం జరిగింది.ఆధునిక పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం.ప్రభుత్వ విద్యాలయాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రజా ప్రభుత్వం ఆధునిక పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అలాగే సిరిసిల్ల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోనరావుపేట లోని మోడల్ స్కూల్ ను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా ఎంపిక చేయడం జరిగింది. వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం మూడపల్లిలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది. పనులు పురోగతిలో ఉన్నాయి.

## పరిశ్రమల అవసరాలు తీర్చేలా..

ఉపాధికి ఊతమిచ్చేలా..ప్రస్తుత మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా యువతకు నూతన టెక్నాలజీ, ఆధునిక యంత్రాలు, ఏఐ, తదితర అంశాల్లో నైపుణ్య శిక్షణ ఇస్తూ వివిధ రంగాల్లో స్థిరపడేందుకు అలాగే పరిశ్రమల అవసరాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ) లను ఏర్పాటు చేస్తుంది. వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి మండల కేంద్రంలో 45 కోట్ల 15 లక్షల రూపాయలతో ఏటీసీ నిర్మాణానికి ఇటీవలే భూమిపూజ చేశాం. ప్రస్తుతం తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలో తాత్కాలికంగా ఏటీసీ కేంద్రాన్ని నిర్వహిస్తూ యువతకు ఏడు విభాగాల్లో శిక్షణ అందించడం జరుగుతుంది. శిక్షణ పూర్తిచేసుకున్న యువతకు స్థానికంగానే కాకుండా విదేశాలలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ (టామ్ కామ్) ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది..సంక్షేమ శాఖ.రాష్ట్రీయ వయోశ్రీ యోజన ద్వారా జిల్లాలోని 3 వేల 521 మంది సీనియర్ సిటిజన్లకు 2 కోట్ల 90 లక్షల రూపాయలతో 16 వేల 631 సహాయ ఉపకరణాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. జిల్లాలో ఇప్పటివరకు 16 అంగన్వాడీ భవనాలు పూర్తి చేసి ప్రారంభించడం జరిగింది.అంగన్వాడీ కేంద్రాల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తూ విద్యార్థుల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన వారందరికీ అందిస్తున్నాం. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యులై ప్రజల వద్దకు తీసుకువెళ్తూ విజయవంతం చేయడానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, న్యాయ అధికారులు, సిబ్బందికి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ సమాచారాన్ని నిరంతరం చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు. ఈ సందర్భంగా మీ అందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రాచారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో కార్పొరేటర్ భాస్కర్ నాయక్




తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 17

కరీంనగర్: స్వచ్ఛత హీ సేవా--2026 కార్యక్రమంలో భాగంగా 28 డివిజన్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్ భాస్కర్ నాయక్ పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ పరిశుభ్రమైన డివిజన్ -- ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి--పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. అలాగే డివిజన్‌లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం వంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని కోరారు. స్వచ్ఛత, పచ్చదనం, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రజలందరూ భాగస్వాములై స్వచ్ఛమైన మరియు పచ్చని డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోషణ మాసం వారోత్సవాలు

జగిత్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):



జాతీయ పోషణ మాసం సందర్భంగా మేడిపల్లి మండల్ పోరుమల్ల గ్రామంలో సర్పంచ్ గుయ్య అంజయ్య అధ్యక్షతనలో పోషణ మాసం వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక మహిళ తల్లి కిషోర బాలికలు మంచి పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని ఉప్పు చక్కర నూనె వాడకం తగ్గించాలని కోరారు. గ్రామంలో ప్లాస్టిక్ కవర్ ఎవరు కూడ ఉపయోగించవద్దని బట్ట సంచులు మాత్రమే వాడాలని సూచించారు. అనంతరం పోషణ మాసం గురించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి ప్రణయ్ గ్రామ కార్యదర్శి నవీన్ ఏఎంఎం గణిత కారోబార్ శ్రీనివాస్ సూపర్వైజర్ షైని మాథ్యూ అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి శంకరమ్మ రాధ శ్రీలత రవళి పాల్గొన్నారు.

# జీతాలు లేక ఆర్థిక ఇబ్బందుల్లో ఈ-పంచాయతీ ఆపరేటర్లు



ఇల్లంతకుంట సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక

పంచాయతీల్లో పారదర్శక పాలన అందించేందుకు నియమించిన ఈ-పంచాయతీ ఆపరేటర్లు వేతనాలు అందక వెతలు పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నా, నెల నెలా జీతాలు చెల్లించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 33 మంది ఆపరేటర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.ఇల్లంతకుంట మండలంలో 35 గ్రామ పంచాయతీలకు కేవలం ముగ్గురు ఆపరేటర్లే విధులు నిర్వహిస్తున్నారు. 5 నెలలుగా జీతాలు రాలేదని, కుటుంబ పోషణ భారంగా మారిందని ఆపరేటర్లు ఎల రాజు, భూక్య ధనోజ్ కుమార్, కునబోయిన నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కలెక్టర్ ను కోరుతున్నారు.

# పాత స్తంభాలకు స్వస్తి

-సర్పంచ్ సుగంధ మాధవ్ రావ్ పాటిల్ పర్యవేక్షణలో కొత్త స్తంభాల ఏర్పాటు:

తానూర్:17సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరిన పాత విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. సర్పంచ్ పర్యవేక్షణలో విద్యుత్ శాఖ సిబ్బంది పనులు చేపట్టారు. ప్రమాదాల నివారణతోపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎల్ఎం(రావీ) కిశోర్,వెల్ఫేర్ రాజు, విద్యుత్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# వేములవాడ పట్టణంలో ఘనంగా నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు





-తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

వేములవాడ, సెప్టెంబర్,17, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారూ.ముందుగా పాత ఆంధ్రా బ్యాంక్ సర్కిల్‌లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం మోదీ జన్మదినం సందర్భంగా భీమేశ్వర ఆలయంలో కోడిమొక్కులు, ప్రత్యేక పూజలు నిర్వహించి, స్కూల్ పిల్లలతో కేక్ కటింగ్, మోదీ చిత్రపటానికి పాలాభిషేకం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ..సనాతన ధర్మ పరిరక్షకుడు, ప్రపంచంలో భారతదేశ ఔన్నత్యాన్ని అత్యున్నత స్థాయిలో నిలుపుతున్న మోదీకి రాజన్న ఆశీస్సులు ఉండాలని కోరామని అన్నారు.ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ..శ్రీకృష్ణుడు చెప్పినట్లు ధర్మం తప్పిన ప్రతిసారీ తాను ఉద్భవిస్తానన్నట్లుగా మోదీ ఈ యుగపురుషుడని భావిస్తున్నామని అన్నారు.తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని, రానున్న రెండేళ్లలో ప్రజలు బీజేపీకి పట్టం కడతారని, తెలంగాణ ఆకాంక్షలు బీజేపీ ఆధ్వర్యంలోనే నెరవేరుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ కుమ్మరి శంకర్, ముత్యం కొండ్లెప్పు, వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, రాష్ట్ర ూజ మోర్చా కార్యదర్శి సంటి మహేష్, లీగల్ సెల్ నాయకులు రేగుల రాజ్ కుమార్, కోల కృష్ణస్వామి, సంటి అంజిబాబు, రేగుల మల్లికార్జున్, పిన్నింటి హనుమాన్లు, రేగుల శ్రీకాంత్, మామిళ్ళ లక్ష్మీరాజ్యం, వివేక్ రెడ్డి, కటకం శ్రీనివాస్, నామాల శేఖర్, గుడిసె మనోజ్, బిల్లా కృష్ణ, సగ్గు రాహుల్, చిక్కుడు మల్లేశం, మహంకాళి శ్రీనివాస్, యశ్వంత్, హరీష్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల కలెక్టరేట్ లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు







-హాజరైన మైనారిటీ వెల్ఫేర్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహమ్మద్ అజాహారుద్దీన్

-జిల్లా ప్రగతి నివేదికను ఉపన్యాసించిన మంత్రి

జగిత్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మైనారిటీ వెల్ఫేర్ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహమ్మద్ అజాహారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్ జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కె.వై ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అజాహారుద్దీన్ మాట్లాడుతూ ముందుగా ప్రజా ప్రతినిధులు అధికారులకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతు 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొంది ప్రజాస్వామ్య భారతదేశంలో అంతర్భాగమైన చారిత్రాత్మకమైన రోజని తెలిపారు. ఈ చారిత్రక ఘట్టానికి 78 సంవత్సరాలు పూర్తై 79 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని నాటి తెలంగాణ ప్రజల త్యాగాలు పోరాటాలు స్వాభిమాన ఆకాంక్షలు మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజాపాలన అందించడం ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని ప్రతి ప్రాంతానికి అభివృద్ధిని చేరవేయడం మనందరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడి సెప్టెంబర్ 1 నాటికి 1000 రోజుల ప్రజా పాలనను పూర్తి చేసుకుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే ప్రజా సంక్షేమం రైతు సంక్షేమం మహిళా సాధికారత విద్య వైద్యం ఉపాధి సామాజిక న్యాయం మౌలిక వసతుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడం విద్యా ఉద్యోగ అవకాశాలను విస్తరించడం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలకు బాటలు వేయడం భవిష్యత్తు తెలంగాణకు దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ పేదలు మధ్యతరగతి కుటుంబాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా లబ్ధి చేకూర్చే పథకాల అమలుతో పాటు కొత్త చట్టాలు కొత్త విధానాలు కొత్త సంస్థలు కీలక పరిపాలనా సంస్కరణలకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రజా పాలన అంటే కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితమైన పాలన కాదని ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారం చూపే పాలన పారదర్శకత జవాబు దారీతనం సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం అనే నాలుగు ప్రధాన స్తంభాలపై ప్రజా ప్రభుత్వం తన పాలనను కొనసాగిస్తోంది తెలిపారు. రాష్ట్రాన్ని భవిష్యత్ తరాలకు మరింత బలమైన అభివృద్ధి చెందిన ఆర్థికంగా శక్తివంతమైన తెలంగాణగా తీర్చిదిద్దేందుకు 'తెలంగాణ రైజింగ్--2047' దార్శనిక పత్రాన్ని రూపొందించామని 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం ఈ విజన్ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణిశ్రీనివాస్ స్థానిక ప్రజా ప్రతినిధులు జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో విమోచన దినం వేడుకలు

జగిత్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక ):




నిజాం నిరంకుశ పాలనకు రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జనసేన పార్టీ నాయకులు కొనియాడారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల నియోజకవర్గ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన పోరాట యోధులు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకుడు బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ తెలంగాణ నేల పౌరుషానికి ఆత్మగౌరవ పోరాటాలకు ప్రతీక అని ఆయన స్పష్టం చేశారు. నాడు నిజాం ముష్కరుల బారి నుంచి ఈ గడ్డను విముక్తి చేయడం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండ పోరాడిన అమరుల త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ వారి ఆశయాలను నేటి తరానికి అందించడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సమాజ హితం కోసం క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగిత్యాల జనసేన శ్రేణులు నిరంతరం పని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గట్ల శ్రీకర్, రవి, కృష్ణ, ప్రవీణ్, నరేష్, అరుణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆర్. సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, గ్రామ పంచాయతీల్లో సర్పంచులు జెండా ఆవిష్కరణలు చేశారు.ఇల్లంతకుంట గ్రామ పంచాయతీ ఆవరణలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, సర్పంచ్ ఎం. రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతాలాపన అనంతరం జెండాకు గౌరవ వందనం చేశారు.అనంతరం తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎం. రాజు మాట్లాడుతూ ప్రజా పాలన లక్ష్యాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం







-ముఖ్య అతిథి గా విచ్చేసిన కార్మిక ,గనుల భూగర్భ శాఖల, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

-స్వాగతం పలికిన కలెక్టర్ ప్రతిమా సింగ్ అదనపు కలెక్టర్ ( రెవిన్యూ ) నగేష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

-జాతీయ పతకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల స్తూపనికి నివాళులు

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 17

గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరెట్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిధిగా విచ్చేయగా.. కలెక్టర్ ప్రతిమా సింగ్ అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పూల బొకే ను అందించి ఘన స్వాగతం పలికిన అనంతరం పోలీస్ అధికారుల నుండి ముఖ్య అతిధి గౌరవ వందనం స్వీకరించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి జాతీయ జెండా ను ఆవిష్కరించిన పిమ్మట ముఖ్య అతిధి తో పాటు, మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ , జిల ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు అమర వీరుల స్తూపనికి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా లోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సందేశం ద్వారా వివరించారు.దనిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థకు పరివర్తన చెందిన చారిత్రక రోజు అని అన్నారు. ప్రజా పాలనలో పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమం మెదక్ మున్సిపల్ ఛైర్పర్సన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

-పోరాట వీరుల చరిత్ర తెలుసుకోవాలి

తానూర్:17సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలం కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ పోరాట వీరుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరంఉందని ఎంపీడీవో శ్రీధర్ అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు అలాగే తాసిల్దార్ కార్యాలయంలో మహేందర్ నాథ్, విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ నరేందర్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుగంధ మాధవ్ రావ్ పటేల్ ఆయా కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు . జాతీయ గీతాన్ని ఆలపించారు ముందుగా మహానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.





# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

తెలంగాణ పత్రిక/దమ్మపేట(సెప్టెంబర్ 17)

ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు గురువారం వేడుకలలో పాల్గొని మహనీయుల ఫోటోలకు పూల దండలు వేసి పుష్పాంజలి ఘటించారు. తదనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థ వైపు అడుగులు పడిన చారిత్రక సందర్భం అని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17న సైనిక చర్య ద్వారా నిజాం పరిపాలించే హైదరాబాద్ పరిసర తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనం అయినట్లు చెప్పారు. తెలంగాణ హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రతీ ఒక్కరికీ ఘన నివాళులు తెలియజేస్తున్నాము అన్నారు. సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్న మనము, ప్రజాపాలన అంటే ప్రజల హక్కులను కాపాడటమన్నారు. ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ పాలన సాగుతుంది అని తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని కొనియాడారు. తదనంతరం పరిశుభ్రత మరియు పచ్చదనాన్ని పెంపొందించడానికి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయించడం. ఎవరినీ చెత్త రోడ్లపై వేయనివ్వకుండా చేస్తాం అని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, ఇంచార్జీ కార్యదర్శి కొల్లు దుర్గారావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, చాట్ల శ్రీనివాసరావు, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, పూనెం పోలమ్మ, దాసరోజు సరిత రామారావు, పసుమర్తి కుసుమాంబ, అత్తులూరి వెంకట రామారావు, చిన్నశెట్టి చిట్టిబాబు, ధర్మసోతు నరేష్, గట్ల సర్వేశ్వరరావు, నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, శంకరవర అయ్యప్ప, మళ్ళా చిన్నా, కొండా ప్రసాద్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా తెలంగాణ విమోచన దిన వేడుకలు

-అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న బీజేపీ నాయకులు

నంగునూరు, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు చౌడుచర్ల వెంకటరామిరెడ్డి, సిద్ధిపేట జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు రజనీకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాల కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన ఉద్యమకారులను నాయ కులు స్మరించుకున్నారు. నిజాం పాలనకు వ్యతిరే కంగా తెలంగాణ ప్రజలు పోరాటం చేశారని నాయ కులు తెలిపారు. ఎందరో ప్రజలు, ఉద్యమకారులు త్యాగాలు చేశారని పేర్కొన్నారు. వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలని అన్నారు. యువత తెలంగాణ చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేం దుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నాయకులు శు భాకాంక్షలు తెలిపా రు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను వారు ప్రస్తావించారు. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, యువతకు అవకాశాలు, ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ వంటి అంశాలను పేర్కొన్నారు. దేశాభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో బీజేపీ నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



మంగపేట,సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు, జిల్లా నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య సూచనలతో బుచ్చంపేట గ్రామంలోని ఎస్టీ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయనపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోషించిన పాత్రను స్మరించుకున్నారు.కార్యక్రమంలో బుచ్చంపేట గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు బూర్గుల వెంకటమల్లు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మాజీ నక్క యాకయ్య గౌడ్, చీమల పుష్ప, ఎట్టి సులోచన, నాలి కౌసల్య, నాగమణి సోయం, రాజేష్ సోయం, నాగుల సతీష్, ఎలీషాలా చిట్టీ, జాజుల నర్సయ్య, జాజుల వీరమల్లు, కాటూరి విజయ్, పగిడిపెల్లి సూరిబాబు, పాగా సర్వేశం తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండ్లపోచంపల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

-జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి



మేడ్చల్ తెలంగాణ పత్రిక:

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి బీజేపీ డివిజన్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. నైజాం పాలన, రజాకార్ల అరాచకాల నుంచి విముక్తి కోసం సాగిన పోరాటాన్ని, సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో'ను ఆయన గుర్తుచేశారు. తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షోయబుల్లా ఖాన్, కొమురం భీమ్ తదితర మహనీయులతో పాటు వేలాది మంది అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళు లర్పించారు. వారి పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ ఐక్యత, అభివృద్ధి, రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాక్స్ మాజీ చైర్మన్ జైతువాల కిషన్, బీజేపీ ప్రధాన కార్యదర్శి చింతలపూడి రామారావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టికాడి నవనీత, బీజేపీ నాయకులు చెంచాల సురేష్ ముదిరాజ్, సుంకు నవీన్, ప్రవీణ్ గౌడ్, వడ్డే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పీసర శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సన్మానం



ముథోల్: 17సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ముథోల్ మండలం లోని చించాల గ్రామానికి చెందిన సాహితీవేత్త, కవి, రచయిత, జర్నలిస్ట్ పీసర శ్రీనివాస్ గౌడ్‌కు ప్రతిష్ఠాత్మకమైన అష్టావధాన బంధువు పురస్కారం లభించింది. శ్రీ హంసవాహిని సాహిత్య కళా పీఠం ఆధ్వర్యంలో వాట్సాప్ వేదికగా నిర్వహించిన లఘు అష్టావధానంలో పాల్గొని విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గురువారం ముథోల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కవి శ్రీనివాస్ గౌడ్ మునుముందు సమాజ హితం కోసం మరెన్నో కవితలు రాసి మరిన్ని పురస్కారాలు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవకుమార్, ఎంపీవో శివకుమార్, సూపర్ డెంట్ ప్రవీణ్ రెడ్డి, ఏపీవో శిరీషా రెడ్డి, కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్లను పరిశీలించిన ప్రేమ్ గౌడ్

రాజేంద్ర నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 17,తెలంగాణ పత్రిక.



రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో జరుగుతున్న నూతన సీసీ రోడ్డు పనులను ప్రేమ్ గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కట్టమైసమ్మ సమీపంలోని పల్లెచెరువు వద్ద జరగనున్న వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకు ండా నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ధనుంజయ, లక్ష్మా రెడ్డి, బాస శ్రీను, అనిల్, ఆంజనేయులు, శేఖర్ తదితరులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కరెంటు కోతలతో వరి కోతలు కోసేదెలా

-విద్యుత్ కోతలను నిరసిస్తూ మెదక్

-బొడమట్పల్లి రహదారిపై రైతుల రాస్తారోకో

పాపన్నపేట, సెప్టెంబర్ 17:(తెలంగాణ పత్రిక)





అప్రకటిత కరెంటు కోతలను నిరసిస్తూ మండల పరిధిలోని నార్సింగి సబ్ స్టేషన్ ముందు మెదక్-బొడుమట్పల్లి ప్రధాన రహదారి పై గురువారం రైతులు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కరెంటు కోతల వల్ల వరి కోతలు ఎలా కోసుకోవాలని, వరి, వివిధ పంటలకు నీరు అందక ఎండిపోయే దుస్థితి ఏర్పడుతుందని వాపోయారు. నిరంతరంగా కరెంటు సరఫరా చేస్తేనే పంటలను కాపాడుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలపై ఏఈ వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విద్యుత్తు అధికారులతో మాట్లాడించడంతో రాస్తారోకోను విరమించారు.

## తాండాలకు పంచాయితీ హోదా.. గిరిజనుల జీవితాల్లో కొత్త వెలుగు

-మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషికి కృతజ్ఞతలు రాజ్యతాండాలో బీఆర్ఎస్ శ్రేణుల పాలాభిషేకం

-గిరిజనులకు గ్రామపంచాయతీల కల్పనపై హర్షం



పాపన్నపేట, సెప్టెంబర్ 17:(తెలంగాణ పత్రిక)

తాండాలకు ప్రత్యేక గ్రామపంచాయతీల హోదా కల్పించి గిరిజనుల ఆత్మ గౌరవానికి పెద్దపీట వేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కృతజ్ఞతగా గురువారం రాజ్య తండాలో బీఆర్ఎస్ కార్యకర్తలు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గిరిజనుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, నినాదాలకు తమ అభిమానాన్ని చాటుకున్నాను. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. తాండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీల ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన గ్రామాలకు స్వయం పాలనకు మార్గం సుగమ మైందన్నారు. గిరిజనులకు విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు కేసిఆర్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు వారి అభివృద్ధికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతి, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం కేసీఆర్ చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తండా ప్రజలు పాల్గొన్నారు.

## హరీష్ కుటుంబానికి అండగా ఉంటాం

-మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్పు..

-మాజి డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి.

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 17



నార్సింగి మండలంలోని జప్తి శివనూర్ గ్రామ సర్పంచ్ కాబోజి నర్సింలు సోదరుడు కాబోజి హరీష్ ఇటీవల రోడ్ ప్రమాదంలో మృతి చెందడంతో మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ, మనోధైర్యం కోల్పోవద్దని సూచించారు.ఈ సందర్భంగా వీరి వెంట శంకరంపేట మండల మాజీ అధ్యక్షుడు పట్లూరి రాజు, నార్సింగి మండల మాజీ అధ్యక్షుడు మైలారం బాబు, గ్రామ మాజీ అధ్యక్షుడు యాదగిరి యాదవ్, మల్లుపల్లి సర్పంచ్ నరేష్, సీనియర్ నాయకులు పిట్ల ఎల్లం, నయీమ్, నరసింగరావు, సంకాపూర్ శ్రీను, సంతోష్, మహేందర్, కిషన్, భూరే, దశరథ్, కార్తీక్ తదితరులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గట్ల మల్యాల విద్యార్థులు ఎంపిక

-జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

-రాష్ట్ర స్థాయిపోటీలకు ఏడుగురు విద్యార్థుల ఎంపిక

నంగునూరు, సెప్టెంబర్ 17(తెలంగాణ పత్రిక):





సాఫ్ట్‌బాల్ క్రీడలో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. జిల్లా స్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. వీరిలో ఏడుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 8న సిద్దిపేటలో జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జడ్పీహెచ్‌ఎస్ గట్ల మల్యాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడా స్ఫూర్తితో పోటీపడ్డారు. తమ ప్రతిభ చాటుకున్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించిన ఎంపిక కమిటీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసింది. పాఠశాలకు చెందిన బి.అర్చన, బి.దీపిక, బి.అర్చిత, బి.ఐశ్వర్య, బి.హర్షిత, ఎం.లాస్య, ఎస్.నందిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఏడుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సిద్దిపేట జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు. పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు ఈ నెల 18, 19, 20 తేదీల్లో నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లిలో జరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసి రమేశ్ తెలిపారు. తమ పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఏడుగురు విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణ పొందుతున్నారని ఆయన తెలిపారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను గట్ల మల్యాల ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ గాండ్ల తిరుమల అభినందించారు. గ్రామ సర్పంచ్ ఇంగ నరేశ్, ఉప సర్పంచి తిప్పని శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు. క్రీడల్లో విద్యార్థులు రాణించడం పాఠశాలకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలోనూ విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు నిరంతరం శిక్షణ అందించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దర్శనాల రాజ్ కుమార్ ను వారు అభినందించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో వ్యాయామ ఉపాధ్యాయుడి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. క్రమబద్ధమైన శిక్షణతోనే విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజయాన్ని అందుకున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ అదే ఉత్సాహంతో పోటీపడేందుకు సిద్ధమవుతున్నారు. తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకునేందుకు సాధన చేస్తున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించి పతకాలు సాధించాలనే లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగుతున్నారు. వారి ప్రతిభకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రోత్సాహం అందిస్తున్నారు. గట్ల మల్యాల జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఏడుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పాఠశాల క్రీడా చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి

-చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాద శక్తులు...

-సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.

-సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్.

పాలకుర్తి (తోరూర్ (తెలంగాణ పత్రిక! ప్రతినిధి పున్నం సారయ్య





తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటా చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాద శక్తుల వ్యతిరేకంగా పోరాడాలి అని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు సందర్భంగా తొర్రూరు మండలంలో మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో అన్ని గ్రామాల్లో అమరవీరుల స్థూపాల దగ్గర పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతంలో నాడుభూమి కోసం, భుక్తి కోసం, వేట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని వారు కొనియాడారు, ఆ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఆ పోరాటానిదని వారు అన్నారు. 4 వేల గ్రామాలలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయని ప్రజలు అన్ని హక్కులతో స్వేచ్ఛగా జీవించారని వారు గుర్తు చేశారు. ఇంతటి మహత్తర పోరాటం ప్రపంచ చరిత్రలో పూటల్లో లికించబడిందని, ఇలాంటి పోరాటాన్ని ఇప్పుడున్న పాలకులు కుల మతాల మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరిస్తున్నారు. కుల మతాల మధ్య జరిగిన పోరాటం కాదని విముక్తి పోరాటమని వారు అన్నారు. ఆ పోరాటాన్ని ఇప్పుడున్న పాలకులు మతోన్మాద శక్తులు చరిత్రను వక్రీకరిస్తున్నాయని, చరిత్రను వక్రీకరిస్తే చరిత్ర మారదని ప్రజలందరూ నాడు జరిగినటువంటి మహత్తర పోరాటం కమ్యూనిస్టుల త్యాగాల గురించి తెలుసుకోవాలని గ్రామ గ్రామాన సభలు సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తొర్రూర్ లో పూసల వెంకటయ్య స్తూపం దగ్గర పూలమాలవేసి నివాళులర్పించి సభ నిర్వహించడం జరిగింది. హరిపిరాల గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు వల్లపు కొమురెల్లి, గోపాలగిరిలో ఉద్యమ నాయకులు యనమాల వెంకటయ్య, కంటాయపాలెం గ్రామంలో బండి స్వామి వేదాచారి, మాట్కాపురం నరసయ్య,గుర్తుర్ లో పెరుమాండ్ల జగన్నాథం , అమ్మాపురం గ్రామంలో తమ్మెర వెంకట రామ నరసయ్య, ముద్దం శ్రీనివాస్ రెడ్డి స్తూపాలకు పూలమాలలేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరిపిరాల మాజీ సర్పంచ్ వల్లపు మల్లయ్య, శ్రీను, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జన్నపరెడ్డి సోమిరెడ్డి, మార్క సాంబయ్య, జమ్మల శ్రీను, డొనక దర్గయ్య, సాయి మల్లు, కంటాయపాలెం గ్రామ ఉపసర్పంచ్ జితేందర్ రెడ్డి, ధరావత్ యాకన్న, వెంకట్ రెడ్డి ,, మట్టపల్లి కుమార్, తిమ్మిడి రవి,భాష గాని ప్రభాకర్ స్వరూప , కోటగిరి సంతోష్ ,రాము, క్రాంతి కుమార్, అనిల్, శోభన్ , కుమార్, షమీన భాగ్య , శైలజ,మంజుల సౌజన్య రాధా, యాకమ్మ, తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ పటేల్ ఉక్కు సంకల్ప ఫలితమే తెలంగాణ విమోచనం

-నిజాం పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించిన యోధుడు సర్దార్ పటేల్

-బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రాల హంసకృష్ణ గౌడ్

మేడ్చల్ తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 17



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కండ్లకోయలో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రాల హంసకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం పాలనలో కొనసాగిందన్నారు. నిజాం నవాబు పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్ల దౌర్జన్యాలతో ప్రజలు నలిగిపోయారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించేందుకు అప్పటి భారతదేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పంతో చర్యలు చేపట్టారని తెలిపారు. 1948 సెప్టెంబర్‌లో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం నిజాం పాలన ముగిసి తెలంగాణ భారత యూనియన్‌లో విలీనమైందని గుర్తుచేశారు. సర్దార్ పటేల్ చూపిన ధైర్యం, ఉక్కు సంకల్పం దేశ సమగ్రతకు బలమైన పునాది వేసిందని హంసకృష్ణ గౌడ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజలు ఆత్మగౌర వంతో జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చరి త్రను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కండ్లకో యలో పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకు లు సముద్రాల కృష్ణ గౌడ్, జిల్లా నాయకులు బి. మల్లేష్, వై. ప్రభాకర్, వై. రాకేష్, టి. వెంకటేష్, విక్రమ్ జైస్వాల్, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కుమ్మరి మల్లేష్, పూజారి శ్రీనివాస్, వై. ప్రణయ్, లక్ష్మీనారాయణ, దానయ్యతో పాటు స్థానిక మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంతు సేవాలాల్ మహారాజ్ రామారావు మహారాజ్ మాజీ సిఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17.





కోటగిరి మండలంలోని సుద్దుల తాండ నూతన గ్రామపంచాయతీలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ మహారాజ్ రామారావు మహారావ్ మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించడం జరిగింది. కెసిఆర్ హయాంలోనే గిరిజన తండాలు గ్రామపంచాయతీలుగా మార్చబడ్డాయి అలాగే గిరిజనులకు రాజ్యాధికారం కల్పించడం జరిగింది. అని బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు తెల్ల రవికుమార్ అన్నారు. గిరిజనులకు బి.ఆర్.ఎస్ హయాంలోని న్యాయం జరిగింది అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి గిరిజన కుటుంబాలకు అమలు చేయలేదు అని అన్నారు. వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని బంజారా సోదరులు పార్టీకి అండగా ఉండాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు మోరే కిషన్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కప్పు సంతోష్ అజ్మీర కిషన్ నాయక్ ఉపసర్పంచ్ శంకర్ భగవాన్ చందర్ గిరిజన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు

**రాయికల్ మండల సెప్టెంబర్ 17(తెలంగాణ పత్రిక ):**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర విశ్వబ్రాహ్మణ మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, శ్రీ విశ్వకర్మ భగవానుడికి భక్తిశ్రద్ధలతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు, సంఘ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రీ విశ్వకర్మ భగవానుడిని సృష్టికి మూలకర్తగా, శిల్పకళ, వాస్తుకళ, చేతివృత్తులకు ఆద్యుడిగా భావిస్తూ విశ్వబ్రాహ్మణులు ప్రతి సంవత్సరం జయంతి వేడుకలను నిర్వహిస్తారని సంఘ సభ్యులు తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సమాజ సభ్యులంతా ఐక్యంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం



ఆనందంగా ఉందన్నారు. యువత సంప్రదాయాలు, సంస్కృతిని కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమాల అనంతరం వచ్చిన భక్తులు, ప్రజలకు సంఘ సభ్యులు అన్నప్రసాదాన్ని వితరణ అందించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ శ్రీ విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. సమాజంలోని సభ్యులంతా ఐక్యతతో ముందుకు సాగుతూ సేవా



కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున,సంఘ నాయకులు మానాల వెంకటి, కొమరోలు వెంకట్రాములు, మానాల శ్రీహరి, పాలిక రవీందర్, పిప్పోజీ మహేందర్ బాబు, గట్టుపల్లి నరేష్ కుమార్, చింతల అజయ్ కుమార్, శ్రీగద్దె రాజు, గట్టుపల్లి రమేష్ కుమార్, ఇమ్మడి విజయ్ కుమార్, సంకోజి అశోక్, కుంబోజి కిషన్, గొల్లపల్లి వెంకటరమణ, కుంబోజి రవి, కొడిమ్యాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు తీవ్ర నిరసన



-హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దగ్ధం
-కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
-విద్యార్థుల తరగతుల బహిష్కరణ

**నంగునూరు, సెప్టెంబర్ 17(తెలంగాణ పత్రిక):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆయన వ్యాఖ్యలను నాయకులు తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి



ఒక్కరూ గౌరవించాలని కోరారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసనలో భాగంగా విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. పాఠశా లల బంద్ నిర్వహించారు. హమారా ప్రసాద్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నంగునూరు తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రాజగోపాలపేట పోలీస్ స్టేషన్‌లోనూ ఫిర్యాదు



చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సర్పంచ్ సానాదుల బాలపోచయ్య, నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, తెలంగాణ ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రాజేందర్ పాల్గొన్నారు. అలాగే మండల దళిత సంఘం నాయకులు అల్లిబిల్లి నరసింగరావు, దేవులపల్లి రాజమౌళి, దేవులపల్లి అయిలయ్య, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాపిగాని నరేశ్ పాల్గొన్నారు. అంబేద్కర్ సంఘం నాయకులు దాసరి రమేశ్, బడే రాజయ్య, జెల్ల మహేందర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నార్సింగిలో ఘనంగా తెలంగాణ విమోచన,ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ జయంతి వేడుకలు

-జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్

**పాపన్నపేట,సెప్టెంబర్17:(తెలంగాణ పత్రిక)**

పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో గురువారం రోజు గ్రామ ఉప సర్పంచ్ శ్రీరామ్ నరేష్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, విశ్వకర్మ జయంతి ప్రధానమంత్రి,ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా జండా ఎగురవేసిన అనంతరం నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఆధ్వర్యంలో 9 కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర కమిటీ పిలుపు నిచినట్లు ఆయనవెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా




కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బీకొండ రాములు నేత,మాజీ జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్, జిల్లా కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు చంద్రన్న,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సిద్ధిరాములు,జిల్లా నాయకులు ఆకుల సుధాకర్,జిల్లామైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి బుల్లెట్,నార్సింగ్ బూత్ అధ్యక్షులు చాకలి పెంటయ్య,రామాపురం ఈశ్వర్, చాకలి



సాయిలు, ఉప్పరి శ్రీకాంత్ సోలంకి, మహేష్, పాపన్నపేట పట్టణ అధ్యక్షుడు సుంకరి కిష్టయ్య, వెంకట్, సాయి బాబా,మల్లేశం,శంకర్ గౌడ్,సున్నం లక్ష్మణ్,బైండ్ల దుర్గయ్య,బైండ్ల రాజు,వడ్ల చంద్రశేఖర్, తాడేపు శేఖర్ లక్ష్మీ నగర్ రమేష్, ఏడుకొండలు, యేసు, కుమార్, విట్టల్, సంతోష్ రెడ్డి, రాజుతో పాటు దాదాపు 50 మంది బిజెపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-విశ్వకర్మ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా
-కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా
-కార్మిక గనుల భూగర్భ శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 17**

విశ్వకర్మల సంక్షేమ ప్రభుత్వమే ద్యేయమని. విశ్వకర్మ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తానని, కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని కార్మిక గనుల భూగర్భ శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ముందుగా కలెక్టరేట్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో మంత్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేశారు. అనంతరం మెదక్ పట్టణంలో నిర్వహించిన భగవాన్ విశ్వకర్మ జయంతిలో ముఖ్య అతిథిగా మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. విశాఖర్మల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. విశ్వకర్మల ~ూజ లలో కోర్సు ప్రారంభించేలా చేస్తామన్నారు.



రాజీవ్ యువ వికాసం లో విశ్వకర్మలకు అవకాశం కల్పిస్తామన్నారు. విశకర్మలు నూతన టెక్నాలజీ అందిపుచ్చుకోవాలన్నారు . విశ్వకర్మ సమస్యలన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తారన్నారు .విశ్వకర్మ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తానని, కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డీవీ.శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్ మెంచు నగేష్, ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ శివరామకృష్ణ, ప్రముఖ వైద్యులు డా. నవీన్ చారి, పంచాయతి రాజ్ ఎస్ఈ నర్సింలు, డిఎస్పీ ప్రసన్న కుమార్, ఇన్స్పెక్టర్ మహేష్,



విశ్వకర్మ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు పూనా రవి చారి, శ్రీనివాస్ చారి, సంగయ్య చారి, శంకర్ దయాల్ చారి, శ్రీనివాస్ చారి మిన్పూర్, నరసింహ చారి, వేణు చారి, కరాటే నగేష్ చారి, రాచపల్లి శ్రీనివాస్ చారి, ప్రవీణ్ చారి, మహేశ్వరాచారి ఆచార్యులు, నవీన్ చారి, చదువుల యాదగిరి, శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతం చారి, సత్యనారాయణ చారి, శంకరయ్య చారి, విశ్వకర్మ సభ్యులు, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గంగాధర్, అశోక్ శ్రీనివాస్ చౌదరి, బాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో ఆడువాల జ్యోతి లక్ష్మణ్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 17**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగాలని, ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభించాలని ఆకాంక్షించారు. జగిత్యాల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆదర్శ జిల్లాగా ముందుకు సాగాలని కోరారు.

## అస్తిత్వ పోరాటానికి ప్రతీక తెలంగాణం

-డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య



**జగిత్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):**

సాయుధ పోరాటం నుండి రైతాంగ పోరాటం వరకు మరువలేని చరిత్ర తెలంగాణదని తెలంగాణ రాష్ట్రం అంటే ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదని అస్తిత్వ పోరాటానికి ప్రత్యేకంగా తెలంగాణ నిలుస్తుందని డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య అన్నారు. పీసీసీ పిలుపు మేరకు తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ పోరాట యోధులకు ప్రజా ప్రతినిధులకు జిల్లా ప్రజలకు అధికారులకు ప్రముఖులకు జర్నలిస్టులకు ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 17 సెప్టెంబర్ 1948 సంవత్సరంలో తెలంగాణ నిజాం చెర నుండి విముక్తి పొంది అఖండ భారత్ లో విలీనమైందని తెలిపారు. ఇంతటి ప్రాముఖ్యత గల సెప్టెంబరు 17వ తేదీని "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం"గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలంగాణ రాష్ట్రం అనేది ఒక భౌగోళిక స్వరూపం మాత్రమే కాదని ఇది ఒక అస్తిత్వ పోరాటానికి ప్రతీక అని అన్నారు. అనాదిగా అణగదొక్కబడిన తెలంగాణ ప్రాంతంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం దశాబ్దాలుగా పోరాటాలు నిరంతరం కొనసాగాయని పేర్కొన్నారు. నాటి ప్రఖ్యాతి గాంచిన "తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం" నుండి నేటి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వరకు ఉవ్వెత్తున చేసిన అనేక పోరాటాలు చరిత్రలో ప్రసిద్ధిగాంచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మన్ పీసీసీ సెక్రటరీ బండ శంకర్ పీసీసీ సేవాదళ్ సెక్రటరీ బోగోజీ ముకేష్ ఖన్నా చాంద్ పాష బీరం రాజేష్ భార్గవ్ బాలముకుందం రవీందర్ రావు కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ వాడలో హృదయ విదారక ఘటన

-ఒకే రోజు మేనల్లుడు, మేనమామ మృతి..విషాదంలో కుటుంబ సభ్యులు

**జగిత్యాల పట్టణం, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):**



జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడలో గురువారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కండ్లపల్లి రోడ్డులో బొక్కల మహేందర్ ప్రమాదవశాత్తు తాగునీటి నల్ల గోతిలో పడి మృతి చెందాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.మహేందర్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో ఉండగానే అదే రోజు సాయంత్రం ఆయన మేనమామ పెద్దపల్లి రమేష్ కూడా మృతి చెందడం మరింత విషాదాన్ని నింపింది. ఒకే కుటుంబానికి చెందిన మేనల్లుడు, మేనమామ ఒకే రోజు మృతి చెందడంతో బంధువులు, స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు. అనూహ్యంగా ఒకే రోజు రెండు విషాద ఘటనలు చోటుచేసుకోవడంతో హనుమాన్ వాడలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలొ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసి చైర్మన్ కొమురిశెట్టి విజయ తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ఈ రోజును నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రాంత ప్రజల పోరాటం, త్యాగాలను స్మరించుకోవడంతో పాటు భావితరాలకు చరిత్రను తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఈకార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి మార్కెట్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు కూడెల్లి ప్రవీణ్ ,ప్రధాన కార్యదర్శి బంగ్లా రాజుగౌడ్ తాహెర్ తాజుద్దీన్ కార్యదర్శులు ప్రవీణ్ నరేష్ వర్మ రేణుక లత పెద్ద వేణి మల్లయ్య ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్కం నాంపల్లి మండల యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్ ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు గాంఢ్ల బాలలక్ష్మి మల్యాల రాజ్వీర్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరిశెట్టి తిరుపతి లక్ష్మీనారాయణ గౌడ్ అక్కపెల్లి బాలయ్య ఏఎంసి డైరెక్టర్లు గెరుగంటి రాజనర్సు కోటలింగం , కార్యవర్గ సభ్యుల తో పాటు కార్యకర్తలు శివంది శ్రీనివాస్ కొక్కు రాజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపంలో పూజలు నిర్వహించిన మాజీ జెడ్పీటిసి



కామారెడ్డి ,సెప్టెంబర్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని అంగడి బజార్, లక్ష్మీనారాయణ స్వామి ఆలయం సమీపంలో గల వినాయక మండపాలలో గురువారం జెడ్పిటిసి మాజీ సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గజవాడ శ్రీకాంత్, చింతల రాజేష్, విట్టల్ రెడ్డి అమర్నాథ్ రవీందర్ రెడ్డి శివశంకర్ గణేష్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు

**– చిన్నారులకు అన్నప్రాసన**

జగిత్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల రూరల్ మండల్ పోరండ్ల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ నక్క హరీష్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా అన్న ప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6 నెలలు నిండిన చిన్నారులకు సర్పంచ్ నక్క హరీష్ స్వయంగా బియ్యం పప్పుతో చేసిన అన్నం తినిపించి అన్నప్రాసన చేశారు. అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనలో కూరగాయలు పండ్లు గుడ్లు పప్పు దినుసుల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పోషకాహారం చాల ముఖ్యమని ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారమే పునాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు వార్డు మెంబర్లు గ్రామ మహిళలు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మ గౌరవంతో జీవించాలి

**-మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 17

దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు. గురువారం కలెక్టర్లోని సమావేశ మందిరంలో దివ్యాంగుల సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా వికలాంగుల కు ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. మోదీ గారు గత 25 సంవత్సరాల పేద ప్రజలకు ప్రజా సేవ చేస్తున్నారని గుర్తు చేశారు. 6 నెలలుగా 461 మంది దివ్యాంగులను గుర్తించి 850 దివ్యంగా సహాయ పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. దివ్యాంగులు మొన్న జరిగిన గ్లాస్ కో క్రీడల్లో ప్రపంచంలో 4 వ స్థానం సాధించి 39 పథకాలు ఇండియాకు తీసుకొచ్చారని , ఇన్ని




పథకాలు ఏ క్రీడలకు కూడా ఇండియాకు రాలేదని, దివ్యాంగులు ఎవరికి తక్కువకాని , ఆత్మవిశ్వాసంతో జీవించాలని అన్నారు.దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా, స్వయం ఆధారితంగా జీవించేందుకు అవసరమైన సహాయాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా అడ్డంకులు లేని, సమగ్ర, సౌకర్యవంతమైన సమాజ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న



కార్యక్రమాల్లో భాగంగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. సహాయ పరికరాల పంపిణీ ద్వారా దివ్యాంగుల చలనశీలత, వినికిడి సామర్థ్యం, దైనందిన కార్యకలాపాల్లో స్వయం ఆధారితత మెరుగుపడటంతో పాటు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కవ్వ గూడ సర్పంచ్ ఇందిరమ్మ, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు





రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామ సర్పంచ్ కుక్కల ఇందిరమ్మ గ్రామ ఉపసర్పంచ్ సత్తయ్య, వార్డు సభ్యులు యాదమ్మ, హరిప్రసాద్, మహేష్, సుజాత, సరిత, జంగయ్య, హంస, సిద్దు, అరుణ్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి. సందర్భంగా గ్రామ సర్పంచ్ కుక్కల ఇందిరమ్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు అందుకు గాను ఎమ్మెల్యే సహాయ సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఎమ్మెల్యే చూపిన చరవతో గ్రామానికి రోడ్డు మంజూరు కావడం ఎంతో సంతోషకరమని అన్నారు. దొడ్డి గ్రామం నుండి నుండి కవ్వ గూడ గ్రామం వరకు బీటీ రోడ్డు కు మూడు కోట్ల 30 లక్షల రూపాయలను కేటాయించడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలన్నీ గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కవ్వ గూడ గ్రామంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఉచిత మహిళా బస్సు ప్రయాణం , ఇందిరమ్మ ఇళ్ల పథకం సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం ప్రజలకు వివరించారు. బాలు ముదిరాజ్ పలుసార్లు ఎమ్మెల్యేక్యాంపు ఆఫీస్ కు వచ్చి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. బాలు ముదిరాజ్ గ్రామం కోసం కష్టపడుతున్నాడని ఎమ్మెల్యే ఈ సందర్భంగా బాలు ముదిరాజ్ ను ప్రశంసించాడు. బాలు ముదిరాజ్ రానున్న రోజుల్లో మరిన్ని అధికార పదవులను చేపట్టి కవ్వగూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు . శంషాబాద్ మండలంలోని ఏ గ్రామానికి ఇంత మొత్తంలో నిధులను కేటాయించలేదని అన్నారు. గ్రామంలో యువకులు పాలనాధికారులుగా ఎన్నికైనందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. సందర్భంగా కుక్కల బాలు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను కవ్వగుడ గ్రామంలోని అర్హులైనవారికి అందేలా చూస్తానని తెలిపారు. తమ గ్రామా అభివృద్ధికి నిధులను కేటాయించిన ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, గ్రామాల సర్పంచులు మల్చలం లక్ష్మీ లింగం, కట్కూరి కోటేశ్వర్ గౌడ్,, శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ , నాయకులు కే చంద్ర రెడ్డి, మహేందర్ రెడ్డి, నీరటి రాజు ముదిరాజ్,అనేగౌని శ్రీకాంత్ గౌడ్, యాదగిరి, శేఖర్ ముదిరాజ్ దండు ఇస్తారి,యాటకారి సిద్దేశ్వర్,రమేష్ యాదవ్, జురికి రమేష్,తాళ్ల జయమ్మ,, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భాజపా ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదిన వేడుక

**-ప్రభుత్వ దవాఖానలో పండ్ల పంపిణీ**

పాలకుర్తి, సెప్టెంబర్ 17(తెలంగాణ పత్రిక):

తెలంగాణ విమోచన దినోత్సవం మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు స్థానిక బస్టాండ్ సమీపంలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మారం రవికుమార్ మాట్లాడుతూ, భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో కొనసాగిందని, అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై విమోచనం సాధించిందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌ను బీజేపీ చాలాకాలంగా ముందుకు తీసుకువస్తోందని తెలిపారు. ప్రభుత్వం సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా నిర్వహించాలని ఆయన కోరారు.అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా పాలకుర్తి పట్టణంలోని



ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు దొంగరి మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశం అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ట పెరిగిందని అన్నారు. నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా



ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు.ఈ సందర్భంగా మారం రవికుమార్ మాట్లాడుతూ, నరేంద్ర మోదీ దేశానికి ప్రధానమంత్రిగా మరింత కాలం సేవలందిస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో బీజేపీ సీనియర్ నాయకులు కమ్మగాని శ్రీకాంత్, కడుదుల నిరంజన్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్, మామిండ్ల వెంకన్న, ఎస్సీ మోర్చా నాయకులు ఇలబెల్లి యాకయ్య, యువ మోర్చా మండల అధ్యక్షులు అమరేందర్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు శంకర్ నాయక్, నాయకులు శ్రీనివాస్, అశోక్, చల్ల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నెత్తుటి చరిత్రకు రాజకీయ రంగులా

**-కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు ఫిరంగి రాజేశ్వరరావు**

**కామారెడ్డి, సెప్టెంబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

1947 ఆగస్టు 15 అర్ధరాత్రి దేశమంతా స్వాతంత్ర్య వెలుగుల్లో తడిసిముద్దవుతుంటే, హైదరాబాద్ సంస్థానంలో మాత్రం నిరంకుశ చీకట్లు అలాగే ఉండిపోయాయి. ఢిల్లీ ఎర్రకోటపై త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడిన వేళ, దక్కన్ పీఠభూమి నేల మీద ఆ జెండా ఎగరేయడమే పెద్ద రాజద్రోహం అయ్యింది. స్వతంత్ర దేశంలో ఉంటూనే స్వేచ్ఛావాయువులు పీల్చుకోవడానికి ఈ ప్రాంత ప్రజలకు మరో పదమూడు నెలల పాటు నిరీక్షణ తప్పలేదు, అదీ కూడా నెత్తురోడిన తర్వాతనే సాధ్యమైంది. అందుకే 1948 సెప్టెంబర్ 17 అనేది కేవలం క్యాలెండర్ లోని ఒక సాధారణ తేదీ కాదు. అదొక సుదీర్ఘ అణచివేతపై సామాన్యుడి ఆత్మగౌరవం సాధించిన చారిత్రక విజయం అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రైతు కూలి సంఘం జిల్లా కన్వీనర్ ఫిరంగి రాజేశ్వరరావు పేర్కొన్నారు. నిజాం పాలన అంటే కేవలం ఒక ముస్లీం పాలకుడి పరిపాలన మాత్రమే అనుకుంటే అది వాస్తవాన్ని దాచిపెట్టడమే అవుతుంది. నిజాం పాలనంటే గడీలదొరల దోపిడీ, వెట్టిచాకిరి, భూస్వామ్య దౌర్జన్యాల విషవలయం, మతంతో సంబంధం లేకుండా బక్కోడి మీద బలిసినోడు సాగించిన అణచివేత. "బాంచన్ నీ కాల్మొక్తా" అనే దైన్యపు బానిస సంకెళ్లను తెంచుకునేందుకు పల్లెపల్లెనా తిరుగుబాటు రాజుకుంది. చాకలి ఐలమ్మ భూపోరాటం దొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తే, కడవెండిలో దొడ్డి కొమరయ్య చిందించిన నెత్తురు ఉద్యమానికి తొలి దివిటీ అయ్యింది. ఆ మంటలే దావానలంలా వ్యాపించి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంగా రూపుదిద్దుకున్నాయి. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుల



కార్యాచరణ ఒకవైపు సాగుతుంటే.. కలంతో నిజాం నియంతృత్వాన్ని నిలదీసి, చేతులు నరికించుకుని ప్రాణాలర్పించిన షోయబుల్లా ఖాన్ వంటి నిఖార్సయిన పాత్రికేయుల త్యాగాలు మరోవైపు కొనసాగాయి. ఇవన్నీ ఒకెత్తయితే, అధికారాన్ని ఎలాగైనా కాపాడుకోవాలన్న తాపత్రయంతో ఖాసిం రజ్వీ ఆధ్వర్యంలోని రజాకార్లు సాగించిన నరమేధం ప్రజాజీవితాన్ని అతలాకుతలం చేసింది. పరిస్థితి విషమిస్తున్న తరుణంలో స్వతంత్ర భారత ప్రభుత్వం రంగంలోకి దిగక తప్పలేదు. నాటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఉక్కు సంకల్పంతో వ్యూహరచన చేసిన 'ఆపరేషన్ పోలో' (పోలీస్ చర్య) సంస్థాన భవితవ్యాన్ని క్షణాల్లో మార్చేసింది. మేజర్ జనరల్ జె.ఎన్. చౌదరి నేతృత్వంలోని భారత సైన్యం కేవలం ఐదు రోజుల్లోనే సంస్థానాన్ని చుట్టుముట్టడంతో, సంస్థానం లోపల,బయట జరుగుతున్న పరిణామాలకు ఉక్కిరిబిక్కిరై ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ లొంగిపోక తప్పలేదు. సరిగ్గా 1948 సెప్టెంబర్ 17 సాయంత్రం డెక్కన్ రేడియో ద్వారా నిజాం లొంగుబాటును ప్రకటించడంతో శతాబ్దాల రాచరికానికి తెరపడి, హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో భాగమైంది. విచిత్రమేమిటంటే, ముప్పావు శతాబ్దం గడిచినా నేటికీ సెప్టెంబర్ 17 చుట్టూ రాజకీయ వాదోపవాదాలు సమసిపో



లేదు. ఒకరు దీన్ని 'విమోచన' అంటారు, ఇంకొకరు 'విలీనం' అంటారు, మరొకరు 'జాతీయ సమైక్యత' అంటారు.ఎవరు ఏ నినాదం ఎత్తుకున్నా దాని వెనుక వారివారి ఓట్ల లెక్కలు వారికున్నాయి.ఏటా ఈ తేదీ రాగానే ఏ పేరు పెట్టాలన్న పంచాయితీలతోనే కాలం గడిపేస్తున్నారు తప్ప, ఆ పోరాటం వెనుక ఉన్న అసలైన ప్రజాస్వామ్య ఆకాంక్షలను నిష్పాక్షికంగా స్మరించుకునే విజ్ఞత కొరవడుతోంది. చరిత్రను వర్తమాన రాజకీయ కళ్లద్దాలతో చూడటం ఎంత ప్రమాదకరమో ఈ చర్చలే స్పష్టం చేస్తున్నాయి. నిజానికి ఆనాడు పోరాడింది ఏ ఒక్క వర్గమో కాదు, ఏ ఒక్క మతమో వేరొక మతం మీదనో కానేకాదు, తమ భూమి, భుక్తి, ఆత్మగౌరవం, ప్రాథమిక హక్కుల కోసం సామాన్యుడు ఎత్తిన బందూకు అది. సెప్టెంబర్ 17ను స్మరించుకోవడమంటే అధికారిక వేడుకలు జరపడానికో, గతాన్ని తవ్వి పాత గాయాలను మళ్లీ రేపడానికో పరిమితం కారాదు. నాటి అమరుల త్యాగాల పునాదులపై నిలబడ్డ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడమే నేటి తరం ఇవ్వాల్సిన నిజమైన నివాళి.అసమానతలు తొలగిపోయి, సామాజిక న్యాయం, ఆర్థిక స్వావలంబన అట్టడుగు వర్గాల వరకు చేరినప్పుడే ఆ మహోద్యమానికి, చిందిన నెత్తుటి చుక్కకు నిజమైన సార్థకత లభిస్తుందని ఆయన అన్నారు.

# కోర్కెలు తీర్చే భోసి కర్ర వరసిద్ధి వినాయకుడు



**-63ఏళ్లుగా ఒకే విగ్రహంతో ఉత్సవాలు**
**-పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా గ్రామస్తుల ఐక్యతా**

**తానూర్:17సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

మండలంలోని భోసి గ్రామంలో 63 ఏళ్లుగా కొలువుదీరిన కర్ర వినాయకుడు భక్తుల కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్నాడు. ఏటా వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాల అనంతరం విగ్రహాన్ని నిమజ్జనం చేయకుండా బావినీటితో పవిత్రం చేసి గ్రామంలోని లక్ష్మీనారాయణ ఆలయంలో భద్రపరుస్తారు. మరుసటి ఏడాది కర్ర వినాయకునికి రంగులు దిద్ది పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది

**రూ.51తో కొనుగోలు:**

నిర్మల్ పట్టణానికి చెందిన పోలకొండగుండాజీ ఈ విగ్రహాన్ని 1963లో కర్రతో తయారు చేశారు.అప్పటి



సర్పంచ్ గంగాధర్, పోలీస్ పటేల్, సిద్దయ్యప్పతో పాటు గ్రామస్తులు కలసి రూ.51కు కొనుగోలు చేసి భోసికి తీసుకొచ్చారు. గుండాజీ11 రోజులు ఉపవాస దీక్షతో విగ్రహాన్ని రూపొందించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అప్పటినుంచి విగ్రహాన్ని నిమజ్జనం చేయకుండా ఏటా పూజిస్తున్నారు. మార్కెట్ లో కొనుగోలు చేసిన మరో గణేష్ విగ్రహాన్ని కర్ర వినాయకుడితోపాటు ప్రతిష్టించి దానినే నిమజ్జనం చేస్తారు.

**కాలినడకన తరలి వస్తున్న భక్తులు:**

తానూర్, భైంసా, ముధోల్,లోకేశ్వరం, బాసర,నిర్మల్, ప్రాంతాలతో పాటు మహారాష్ట్రలోని భోకర్, నాందేడ్, హిమైత్ నగర్, తురాటి, రాఠి, తదితర గ్రామాల నుంచి భక్తులు కాలినడకన భోసికి చేరుకుంటున్నారు. విద్య ఉద్యోగం వివాహం సంతానం తదితర కోరికలు నెరవేరుతున్నాయని భక్తులు విశ్వసిస్తూ ముడుపులు కడుతున్నారు.

**ఒక్క విగ్రహంతో గ్రామ ఐక్యత:**

ప్రస్తుతం గ్రామాల్లో వీధుల వారీగా గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న...భోసిలో మాత్రం గ్రామస్తులంతా కలిసి ఒకే కర్ర వినాయకుడిని పూజించడం ప్రత్యేకతగా నిలుస్తుంది దీంతో గ్రామంలో ఐక్యతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. గత పదేళ్లుగా గ్రామ యువకులు గణపతి దీక్ష చేపడుతుండగా... ఈ ఏడాది 40 మంది దీక్ష తీసుకున్నారు. ఈ పూజల వల్ల విద్యావంతుల సంఖ్య పెరుగుతూ గ్రామస్తులు పట్టభద్రులవుతున్నారాని



నమ్ముతున్నారు. గ్రామం లో170 మందికి పైగా ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాల్లో ఉన్నారు వ్యాపారంలో గ్రామం ముందడుగు వేస్తుంది కర్ర వినాయకుని మహిమతోని ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని గ్రామస్తుల విశ్వాసం.

**11రోజులు భక్తి.. ఆధ్యాత్మిక సందడి :**

వినాయక ప్రతిష్టిపిన అనంతరం 11 రోజుల పాటు ఆలయంలో దత్తాత్రేయ సప్తహం నిర్వహిస్తారు. మధ్యాహ్నం గీత ప్రవచనాలు సంస్కృతి కార్యక్రమాలు రాత్రి వేళ కీర్తనలు నిర్వహిస్తారు. ఉదయం సాయంత్రం హారతి కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేస్తారు. తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు చేరుకొని మొక్కులు చెల్లించి ముడుపులు కడుతున్నారు.

**భక్తుల సౌకర్యమే లక్ష్యం:**

గ్రామస్తుల సహకారంతో ఎటా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్, గ్రామస్తులు తెలిపారు. భక్తుల సంఖ్య ఎటా పెరుగుతుందని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఆలయ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**- ఆత్మకూర్ మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలు**

**ఆత్మకూర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూర్ మండలంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారులు గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ బాబూలాల్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి జెండాను ఎగురవేశారు. ఆత్మకూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కవిత జాతీయ జెండాలను ఎగురవేశారు.



మండలంలోని వివిధ గ్రామపంచాయతీలు, పాఠశాలల్లో సర్పంచులు, అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. దీంతో మండలవ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

# ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

**-బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో**



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17**

భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా బిజెపి గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న వారికి బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదినాన్ని సేవా దినోత్సవంగా నిర్వహిస్తూ, ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఇది స్ఫూర్తిదాయకమైన రోజు. "మోదీ గారి సంకల్పం వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రపంచంలో మూడో ఆర్థిక దేశంగా అభివృద్ధికి దేశ ప్రగతికి మార్గం అన్నారు. ప్రజాసేవే బీజేపీ కార్యకర్తల లక్ష్యం అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింలు కార్యదర్శి రాజు నాయకులు బండ దేవయ్య శ్రీనివాస్ చారి శ్రీనివాస్ సర్వోత్తమ్ నర్సింలు కృష్ణ కాంత్ యాదవ్ రవీందర్ నాయక్ దేవేందర్ యాదవ్ దేవేందర్ నాయక్ రాజు శ్రీనివాస్ గౌడ్ రమేష్ రాజేష్ చారి నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు అవమానం

**- బాధ్యులపై కఠిన చర్యలు తప్పనిసరి**
**-డీసీసీ డిపార్ట్మెంట్ ఎస్సీ చైర్మన్ దుమాల రాజ్ కుమార్ హెచ్చరిక**

**జగిత్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):**



డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అవమానించే విధంగా వ్యవహరించిన హమారా ప్రసాద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దేశద్రోహం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని అంబేద్కర్ ఆశయాల పరిరక్షణ కోసం మా పోరాటం ఎప్పుడైనా కోనసాగుతుందని డిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ 16 వార్డు కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్ హెచ్చరించారు. అంబేద్కర్ కల్పిత నాయకుడని బుక్ రిలీజ్ చేస్తానని సోషల్ మీడియాలో అంటున్నాడని ఈ బుక్ పబ్లిష్ చేసిన ప్రింటింగ్ చేసిన ప్రెస్ వారి పైన కూడ ఎస్సి ఎస్టీ కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా ఆర్థిక సాయం అందజేత

**-కుటుంబానికి 36 వేల రూపాయల ఆర్థిక సాయం**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన గెరిగంటి రాజు నెల రోజుల క్రితం అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను తోటి స్నేహితులు గురువారం పరామర్శించారు. తమతో కలిసి చదువుకున్న మిత్రుడు మృతి చెందడంతో విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు తోటి మిత్రుడి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న స్నేహితులు తమ వంతు సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. అందరూ తలకొంత చొప్పున నగదును సమకూర్చుకుని 36 వేల ఆర్థిక సహాయాన్ని సేకరించారు మొత్తం డబ్బులను రాజు కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు భవిష్యత్తులో తన స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# కోటగిరిలో విశ్వకర్మ జయంతి వేడుకలు

**కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17.**



కోటగిరి మండల కేంద్రంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. విటలేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విశ్వకర్మలు ఆదిదేవుడు అని కొనియాడారు. అన్ని దేవతలకు మూలం విశ్వకర్మడువని విశ్వకర్మ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు పురాణాలు ఇతిహాసాల లో విశ్వకర్మనికి ఎంతో విశిష్టత ఉంది అని దేవతలు ఉపయోగించే ప్రతి ఆయుధం ప్రతి వాహనం విశ్వకర్మడు తయారు చేసిందని గుర్తు చేశారు. విశ్వకర్ముడి గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు మోరే కిషన్ తెల్ల రవికుమార్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కప్ప సంతోష్ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వడ్ల శ్రీనివాస్ వడ్ల శ్యాంసుందర్ వడ్ల లక్ష్మణ్ వడ్ల ఉమాకాంత్ వడ్ల రాజు కమ్మరి బన్నీ శివ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజాం మా నిజాం

# ధైర్యంగా ఉండండి... అండగా నేనున్నాను, నేను చూసుకుంటాను

**-ఆపదలో ఉన్న కార్యకర్తకు అండగా నిలిచిన ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 17 సెప్టెంబర్**

మెదక్ టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ భువన చెంద్రకు ఏషియన్ పిసీఎల్ రైట్ లెగ్ సర్జరీ జరిగిన విషయం తెలుసుకున్న యంగ్ డైనమిక్ లీడర్, మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు గారు "ధైర్యంగా ఉండండి... అండగా నేనున్నాను, నేను చూసుకుంటాను" అంటూ భువన చెంద్రకు ధైర్యం చెప్పారు. కార్యకర్త కష్ట సమయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న డా. మైనంపల్లి రోహిత్ రావు గారి ఆప్యాయతకు కార్యకర్తలు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, 27 వార్డు కౌన్సిలర్ అస్తర్గల్ల రాణి బాలరాజ్,వార్డు ఇన్చార్జులు లక్ష్మణ్ శిబిరాములు రమేష్ గణేష్ పరమేష్ బలరాం శ్రీకాంత్ చదల్ నవీన్ గారు,యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో పాడి గేది మృతి

**-60 వేల రూపాయల నష్టం**
**-ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి ఆవేదన**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన రైతు మేళ్ల సాయిలుకు చెందిన పాడి గేదె పాము కాటుతో మృతి చెందింది గేదెను వెటర్నరీ వైద్యుడికి చూపించగా పాము కాటుతోనే మృతి చెందినట్లు వైద్యుడు నిర్ధారించినట్లు రైతు తెలిపారు మృతి చెందిన పాడి గేదె విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు పాడి గేదె మృతితో తన కుటుంబానికి ఆర్థికంగా నష్టం వాటిల్లిందని తెలుపుతూ ప్రభుత్వం స్పందించి తనకు ఆర్థిక సాయం అందేలా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# సుధా హైస్కూల్ లో... విద్యార్థులచే మోడీకి జన్మదిన శుభాకాంక్షలు




**పాలకుర్తి,సెప్టెంబర్ 17(తెలంగాణ పత్రిక):**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా హైస్కూల్లో చిన్నారులచే జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వినూత్న రీతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాపాక విజయ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దేశ భక్తిని, దేశ నాయకుల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్ ను వెంటనే అరెస్ట్ చేయాలి

**-టిజీ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంగన్న డిమాండ్**

**కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17.**

హమారా ప్రసాద్ ఒక తెలివిలేని హౌలే గాడని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న పేర్కొన్నారు. ఈ సందర్బంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండల కేంద్రంలో గల డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కల్పిత నాయకుడని, అయనపై తాను పుస్తకం రాస్తానని సోషల్ మీడియా ద్వారా ప్రకటించిన అంబేద్కర్ వ్యతిరేకి హమారా ప్రసాద్ కు వ్యతిరేకంగా బీర్కూర్ – బాన్సువాడ ప్రధాన రహదారిపై గురువారం ధర్నా, రాస్తారోకో నిర్వహించి, హమారా ప్రసాద్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ కు పూలమాల వేసి ఘనంగా నివాళులను అర్పించారు. ఈ సందర్బంగా గంగన్న మాట్లాడుతూ..... అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ వెంటనే తన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 32



డిగ్రీలు చేసిన అంబేద్కర్ గురించి ఒక్క డిగ్రీ కూడా దిక్కులేని హమారా ప్రసాద్ విమర్శలు అవివేకమని, దళిత సంఘాల ఉద్యమం నేపథ్యంలో హమారా ప్రసాద్ ను ఉత్తుత్తి అరెస్ట్ చేశారని, అది అరెస్ట్



చేయడం కాదని, అయనను దళిత సంఘాలు, అంబేద్కర్ అభిమానుల నుండి ప్రభుత్వం రక్షణ కల్పించిందన్నారు. హమారా ప్రసాద్ వెనుక ఎంతటి శక్తి ఉందో వెంటనే బహిరంగ పర్చాలని, అయనతో మాట్లాడిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ లతో పాటు మనువాదుల అంతుచూస్తామని హెచ్చరించారు. హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షిస్తేనే మరొకరు భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్, అదేవిధంగా మహనీయులపై విమర్శలు చేసేందుకు భయపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, కుర్రి కృష్ణ, ప్రవీణ్ గౌడ్, దళిత నాయకులు వెండి యాదవ రావు, కొరిమె రఘు, బంగారు రవి, నల్లజెరు బాలరాజు, మెక్క రమేష్, లింగమయ్య, పట్వారి గంగారాం, నీరడి రాములు, బోయి చిన్న సాయిలు, పిడుగు బసంత్, మెక్క శివరాజ్, శంకర్, సాయిలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు







**-మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలు**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారులు గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు తహసీల్దార్ కార్యాలయంలో మారుతి రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి హనుమంతు నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు పోలీస్ స్టేషన్లో ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు మండలంలోని వివిధ గ్రామపంచాయతీలు, పాఠశాలల్లో సర్పంచులు, అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. దీంతో మండలవ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది

# వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

**-సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ.**

**మాడ్గులపల్లి//నల్గొండ//సెప్టెంబర్ 17:(తెలంగాణ పత్రిక):-**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మాడ్గులపల్లి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకులు పుల్లెంల శ్రీకర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం, కూలీలు, పేద ప్రజలు నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా సాగించిన చారిత్రాత్మక పోరాటాన్ని స్మరించుకుంటూ సెప్టెంబర్ 17వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు ఘన నివాళులు అర్పించనున్నారు.



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా భూమి, వెట్టి చాకిరీ నిర్మూలన, సామాజిక న్యాయం కోసం ప్రజలు సాగించిన పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వారోత్సవాల్లో భాగంగా బైక్ ర్యాలీ, సభలు, అమర వీరులకు నివాళు లర్పించడం, ప్రజా సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, యువత, మహిళలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సీపీఎం మండల నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, మల్లారెడ్డి, ఎర్ర కన్నయ్య, పతాని శ్రీను, తంగెళ్ళ నాగమణి, ఊరుగొండ శ్రీను, నారాయణ రెడ్డి, ఐతగాని విష్ణు, ఎలిజాల రమేష్, గవ్వ రవి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే





**-డయల్-112 కాల్స్పై తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలి.**
**-23న జరిగే గణేష్ శోభాయాత్రకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి.**
**-నిర్దేశిత సమయానికి నిమజ్జనం పూర్తయ్యేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలి.**

**వేములవాడ, సెప్టెంబర్,17, తెలంగాణ పత్రిక.**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ను గురువారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్లో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు.డయల్-112కు వచ్చే కాల్స్పై అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి, వీలైనంత త్వరగా సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు చట్ట పరిధిలో సహాయం అందించాలని ఆదేశించారు.నేరాల నియంత్రణలో భాగంగా పట్టణ ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, బ్లూకోల్ట్, పెట్రోకార్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, పాత నేరస్తులు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.ఈనెల 23న నిర్వహించనున్న గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.గణేష్ ఉత్సవ నిర్వాహకులతో సమన్వయం చేసుకుని శోభాయాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణ మరియు నిర్దేశించిన సమయానికి నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా తదితర అంశాలపై ముందస్తుగా అవగాహన కల్పించాలని సూచించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోషల్ మీడియా పై నిఘా కఠినతరం చేయాలని, నిబంధనలు ఉల్లంఘించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేల పోస్టులు పెట్టె వారిపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.నిమజ్జనం సందర్భంగా డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, అనుమతి లేకుండా డీజేలు వినియోగిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్పీ వెంట డీఎస్పీలు శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు, సీఐలు వీర ప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు ప్రేమానందం, శ్రీనివాస్, రాహుల్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## 22వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మి కోటేశ్వర రావు అధ్వర్యంలో వినాయక మండపం వద్ద మహా అన్నదానం ఏర్పాటు

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 17:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణం 22వ వార్డులో వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా వార్డు కౌన్సిలర్ పద్మశెట్టి లక్ష్మి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు, వార్డు ప్రజలకు స్వయంగా అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా భక్తి, సేవాభావంతో అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.యూసుఫ్, అంగోతు హతిరాం నాయక్, పెండ్యాల పద్మావతి, సోము సైది రెడ్డి, కూరపాటి సంబసివ రావు, కిరణ్, అంజి, లచ్చు నాయక్, మనోహర్, వార్డు ప్రజలు, భక్తులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నిర్వాహకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీల్లో ఉత్సాహంగా బాలికలు







తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 17

అండర్--14 విభాగంలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలు హోరాహోరీ కరీంనగర్: జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ పోటీల్లో భాగంగా రెండో రోజు అండర్--14 బాలికల విభాగంలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారిణులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలను కరీంనగర్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, డీవైఎస్ఓ శ్రీనివాస్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి బన్సీలాల్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం వారు క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలిపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. రెండో రోజు బాలికల విభాగంలో సుమారు 1,000 నుంచి 1,200 మంది క్రీడాకారిణులు పాల్గొన్నట్లు తెలిపారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు పీడీలు, పీఈటీలు కృష్ణ, లక్ష్మణ్, నాగరాజు, శేఖర్ రాజబాబు, సూర్యప్రకాశ్, రేణుక, శ్రీలత, జ్యోతి, శ్రీనివాస్, రాజ్‌కుమార్, హరీష్, అస్లాం, సౌజన్య, వీరన్న, వీర్‌పాల్, పాషా, కుమార్ తదితరులు కృషి చేశారు. బాలికలు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబరిచారు. విజేతలు తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక కానున్నారు.

## ప్రజా పాలన దినోత్సవం కాదు

-తెలంగాణ విమోచన దినోత్సవ
-బీజేపీ మండల అధ్యక్షుడు కోడే రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17



సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా కాకుండా తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ నిజాం, రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటాన్ని, అమరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విమోచన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందుపరచడంతో పాటు యువతకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింలు కార్యదర్శి రాజు నాయకులు బండ దేవయ్య శ్రీనివాస్ చారి సర్వోత్తమ్ శ్రీనివాస్ నర్సింలు కృష్ణ కాంతి యాదవ్ రవీందర్ నాయక్ దేవేందర్ యాదవ్ దేవేందర్ నాయక్ రాజు శ్రీనివాస్ గౌడ్ రమేష్ రాజేష్ చారి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబరు 17.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామపంచాయతీ ఆవరణంలో జాతీయ పతాకాన్ని గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో విధులను సమర్థవంతంగా నిర్వహించిన బీఎల్ఓ ప్రేమలతను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మామిడి సతిరెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. గ్రామాభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ సైదులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి పావని, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవం



ముధోల్: 17సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని ఆయా ప్రభు త్వ కార్యాలయాల్లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గురువారం ఘనంగా జరుపుకున్నారు. తహశీ ల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీలత, మండల పరిషత్తు కార్యాల యంలో ఎంపీడీవో లవ కుమార్ , గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో ఆన్వర్ ఆలీ, వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్త ఆకుల దినేష్, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల లో ప్రిన్సిపాల్ లు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. 1948 సెప్టెం బర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని గుర్తు పలువురు గుర్తుకు చేశారు. అందుకు గుర్తుగా ఈ రోజును నిర్వహిస్తున్నామని తెలిపారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ కోసం పోరాడిన ఉద్యమకారులు, యోధుల త్యాగాలను ఈ సంద ర్భంగా స్మరించుకున్నారు. సెప్టెంబర్ 17కు విమోచన దినోత్సవం, విలీన దినోత్సవం, ప్రజా పాలన దినోత్స వం వంటి భిన్న పేర్లు వాడుకలో ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వం 2024 నుంచి ఈ రోజును అధికారి కంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తా

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
-కుల సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోంది

జగిత్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి విశ్వకర్మ బ్రహ్మోత్సవాలను ప్రారంభించి జగిత్యాల పట్టణ స్వర్ణకార సంఘంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా హాజరై ఇండియన్ రెడ్ క్రాస్ అధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. 75 వ సారి రక్తదానం చేసిన కనపర్తి రవి ని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య కో-ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ బండ శంకర్ టివి సత్యం టివి సూర్యం మంచాల కృష్ణ సిరిసిల్ల శ్రీనివాస్ కౌన్సిలర్లు పంబాల సుజాత రాము సాయికిరణ్ దుమాల రాజ్ కుమార్ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.



## మాడ్గులపల్లి మండల స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు



మాడ్గులపల్లి//నల్గొండ//సెప్టెంబర్ 17:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల ప్రత్యేక అధికారి పి. సాహితి అధ్యక్షతన మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని వివిధ శాఖల అధికారులతో ఆయా శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు మరియు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ. సత్యం, ఎంపీడీవో జి. వంశీధర్, తహసీల్దార్ ఎస్.సరోజ పావని మరియు వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



ముధోల్:17సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ముధోల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏబీవీపీ నిర్మల్ జిల్లా కన్వీనర్ మూడపెల్లి దినేష్ మాట్లాడుతూ.. తెలంగాణ విమోచన పోరాటంలో ఎందరో వీరులు చేసిన త్యాగాలను నేటి యువత స్మరించుకోవాలన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, విమోచన పోరాట చరిత్రను భావితరాలకు తెలుసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమరవీరుల త్యాగాలను పాఠ్యాంశాల ద్వారా విద్యార్థులకు పరిచయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు, ఏబీవీపీ నగర సంయుక్త కార్యదర్శి సతీష్, రాజు, వెంకటేష్, సాయినాథ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి పూజ అన్నదానం

జగిత్యాల సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల పట్టణంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణపతి పూజా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్ మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంతసురేష్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతిలక్ష్మణ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జగిత్యాల మండల కార్యదర్శిగా గుండారపు సాయి కిరణ్

జగిత్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):



అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కాలే జగన్నాథం చారి ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస్ చారి జగిత్యాలకు చెందిన కృష్ణానగర్ వార్డు కౌన్సిలర్ గుండారపు సాయి కిరణ్ ను జగిత్యాల మండల సహాయ కార్యదర్శిగా నియమిం చారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన పట్నాల సావిత్రి ప్రధాన కార్యదర్శి లింగాచారి కార్యదర్శి సత్యం ఉదయ భాస్కర్ రమణ తదితరుల కు సాయికిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



మందమర్రి మండలం (రామకృష్ణాపూర్) : తెలంగాణ పత్రిక

క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అలనాటి తెలంగాణ ప్రజల బానిస బ్రతుకులు నిజాం పరిపాలనలో ఎదుర్కొన్న నిరంకుశత్వ పాలనలో తెలంగాణ ప్రాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కొన్న సంఘటనల గురించి స్మరించుకున్నారు. ప్రతి ఒక్క పౌరుడు తెలంగాణ అభివృద్ధికి తోడ్పడవలసిన అవసరం ఉందని నాయకులు అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మురళి కృష్ణ కౌన్సిల్ సభ్యులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో మధుసూదనాచారి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17:

విశ్వకర్మ జయంతి సందర్భంగా జీడిమెట్ల ఎన్నా చెరువు సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, ఐశ్వర్యంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, వీరారెడ్డి నరేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ పెద్దలు, సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు మధుసూదనాచారికి స్వాగతం పలికి పూజా కార్యక్రమాల్లో భాగస్వాములను చేశారు. అనంతరం విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ కరాటే విజేతలకు సన్మానం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17:



బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి 28 పతకాలు సాధించిన భూమ్స్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుడు సొంటిరెడ్డి పున్నారెడ్డి సన్మానించారు. బెంగళూరులో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో భూమ్స్ స్పోర్ట్స్ అకాడమీకి చెందిన 16 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కటా, కుమిటే విభాగాల్లో పోటీపడి మొత్తం 28 పతకాలను సాధించి తెలంగాణ రాష్ట్రానికి, అకాడమీకి గుర్తింపు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అకాడమీలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పున్నారెడ్డి హాజరై విజేతలను అభినందించి సన్మానించారు. విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో విద్యార్థులు ప్రతిభ చాటడం అభినందనీయమన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దిన కృష్ణ మాస్టర్, తల్లిదండ్రులు, విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి

-ముధోల్ సీఐ రవీందర్ నాయక్

ముధోల్: 17సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ముధోల్ సీఐ రవీందర్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మజీద్ చౌక్ వద్ద సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్, ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్ ల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బిట్ల పెర్సిస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి వ్యాపార సంస్థ, దుకాణం, ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంతో పాటు, ఏదైనా ఘటన జరిగినప్పుడు ఆధారాలను సేకరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు సూచనలను పాటించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. దీంతో సీసీ కెమెరా ఏర్పాటుకు సహకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్ కు సీఐ, ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు.

# తాండాలకు పంచాయితీ హోదా గిరిజనుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన కెసిఆర్

-మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కృతజ్ఞతలు తెలిపిన సిత్యతండా ప్రజలు

-గిరిజనులకు గ్రామపంచాయతీల కల్పనపై హర్షం

మాడ్గులపల్లి//నల్గొండ//సెప్టెంబర్ 17:(తెలంగాణ పత్రిక):-



గిరిజన తాండాలకు ప్రత్యేక గ్రామపంచాయతీల హోదా కల్పించి గిరిజనుల ఆత్మ గౌరవానికి పెద్దపీట వేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ కృతజ్ఞతగా సిత్యతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయరపు ఉమా వెంకన్న ఆధ్వర్యంలో గురువారం రాజ్య తండాలో బీఆర్ఎస్ కార్యకర్తలు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గిరిజనుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, నినాదాలకు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ. తాండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీల ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన గ్రామాలకు స్వయం పాలనకు మార్గం సుగమ మైందన్నారు. గిరిజనులకు విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు కేసిఆర్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు వారి అభివృద్ధికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతి, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం కేసీఆర్ చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తండా ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొనసాగిందని పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో నిర్వహించిన ఆపరేషన్ పోలో చర్య వలన 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనం చేయబడింది అని పేర్కొన్నారు.దఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత, జవాబుదారీతనం ఎంతో కీలకమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరం పరిష్కరించే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రజా సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్‌లో ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

-ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ నాయికోటి శ్యామయ్యలి

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17

టేక్మాల్ మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ నాయికోటి శ్యామయ్య ఆధ్వర్యంలో టేక్మాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం చేపట్టారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రోగులకు పండ్లు అందజేస్తూ వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయికోటి శ్యామయ్య మాట్లాడుతూ, ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా సేవకు ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన వారికి తమ వంతు సహాయం అందించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుండాలని సూచించారు. సమాజంలో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. జన్మదిన వేడుకలను ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలతో నిర్వహించడం మంచి సంప్రదాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, లేబర్ సెల్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది,బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధిరాములు, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, వడ్డె రాములు, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మోహన్,





మండల ప్రధాన కార్యదర్శి సేనాపతి, ఉపాధ్యక్షులు నాగరాజు, సెక్రటరీ శేఖర్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం డ్రోన్ సేవలు

-అందుబాటులోకి తేవాలని నిర్ణయం

-డ్రోన్ కొనుగోలుకు పీఏసీఎస్ పాలమాకుల కార్యవర్గం తీర్మానం

-జెండా ఆవిష్కరించిన అధ్యక్షుడు ఎల్లంకి మహిపాల్ రెడ్డి

నంగునూరు, సెప్టెంబర్ 17(తెలంగాణ పత్రిక) :

వ్యవసాయంలో ఖర్చు, సమయాన్ని తగ్గించేందుకు రైతులకు ఆధునిక సాంకేతిక సేవలను అందుబాటులోకి తీసుకు రావాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కీలక నిర్ణయం తీసుకుంది. సంఘం పరిధిలోని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సొసైటీ ఆధ్వర్యంలో వ్యవసాయ డ్రోన్‌ను కొనుగోలు చేసి రైతులకు సేవలు అందించాలని తీర్మానించింది. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం పీఏసీఎస్ పాలమాకుల కార్యాలయ ఆవరణలో సంఘం అధ్యక్షుడు ఎల్లంకి మహిపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యవర్గ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో రైతులకు అందిస్తున్న సేవలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎల్లంకి మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ సంఘం పరిధిలోని



రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో డ్రోన్‌ను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుతం పీఏసీఎస్ ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు, రైతులకు యూరియా పంపిణీ వంటి సేవలు కొనసాగుతున్నాయని చెప్పారు. వీటికి అదనంగా డ్రోన్ సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుతం మండలంలోని పలు గ్రామాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల ద్వారా సాగునీటి లభ్యత పెరగడంతో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతోందని అన్నారు. ఆయిల్ పామ్‌తో పాటు ఇతర పంటలకు అవసరమైన పోషకాలు, ఎరువులు, సూక్ష్మపోషక ద్రావణాలను పిచికారీ చేయడంలో వ్యవసాయ డ్రోన్‌లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బోరాన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, నానో యూరియా వంటి వాటిని పంటలపై పిచికారీ చేయడానికి డ్రోన్ సాంకేతికతను వినియోగించుకోవచ్చని తెలిపారు. తద్వారా పిచికారీ పనులను తక్కువ సమయంలో పూర్తి చేయడంతో పాటు రైతుల శ్రమ, సమయాన్ని ఆదా చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. వ్యవసాయ కూలీల కొరత, పెరుగుతున్న సాగు విస్తీర్ణం వంటి పరిస్థితుల్లో ఆధునిక సాంకేతికతను రైతులకు చేరువ చేయాల్సిన అవసరం ఉందని మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. పంటలకు అవసరమైన పిచికారీ పనులను సకాలంలో చేపట్టడం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరేలా సంఘం కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో రైతుల నుంచి డ్రోన్ సేవలకు మరింత డిమాండ్ ఏర్పడితే అవసరాన్ని బట్టి అదనంగా మరిన్ని డ్రోన్‌లను కొనుగోలు చేసి రైతులకు అందుబాటులో ఉంచే అంశాన్ని కూడా పరిశీలిస్తామని ఆయన వెల్లడించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి పీఏసీఎస్ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన స్ఫూర్తితో ప్రజలకు సేవలు

**-ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం**
**- నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్**

దేవులపల్లి యాదగిరి నంగునూరు, సెప్టెంబర్ 17(తెలంగాణ పత్రిక):

ప్రజాపాలన స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు నిరంతరం కృషి చేయాలని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుల



త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు పాలన అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగాలని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, నాయకులు ముందుండాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే నిజమైన ప్రజాసేవ అని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, గౌరబోయిన సంపత్, జంగటి శ్రీనివాస్, దాసరి కిషన్, రాగుల కనకయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాండ్ల రమేశ్, ఐలేని యాదగిరి గౌడ్, నాగరాజుపల్లి బాలయ్య, బాగు శ్రీకాంత్ యాదవ్, పంగ రాజశేఖర్ రెడ్డి, ఎండీ ఎజాస్, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం...ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 17:(తెలంగాణ ప్రతినిధి):-

నల్గొండ జిల్లా వేములపల్లి మండల అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన పాలన, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. ఈరోజు వేములపల్లి మండల కార్యాలయంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన మండల అభివృద్ధి కార్యక్రమాలు మరియు సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై మండల సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలు తదితర



అంశాలపై అధికారులతో సమీక్షించారు. గ్రామాల వారీగా అభివృద్ధి పనుల పరిస్థితిని తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.



మండల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా పరిపాలన కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల అధికారులు, సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవము

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 17

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవమును ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ పాల్గొన్నారు. సింగరేణి సంస్థ ఆదేశాల మేరకు గురువారం న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ నిర్వహణలో భాగముగా కొత్తగూడెం ఏరియా జి.ఎం. సిహెచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో జి.ఎం. కార్యాలయంలో జాతీయ జెండా ఆవిస్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం గారు మాట్లాడుతూ... భారత దేశానికి 1947 ఆగస్ట్ 15 న స్వాతంత్ర్యము వస్తే , తెలంగాణ కు మాత్రం 1948 సెప్టెంబర్ 17 న సంపూర్ణ భారతదేశం అవతరించినది. తెలంగాణ రాష్ట్ర ప్రగతి పథంలో నడవడానికి అవసరమైన విద్యుత్ కు అందించేందుకు కావాల్సిన బొగ్గును ఉత్పత్తి రవాణా చేయుటలో సింగరేణి ఎంతో కృషి చేస్తుందని మరి ముఖ్యంగా సింగరేణి తెలంగాణలో



భాగముగా పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి సిజడ ఎండి జ్యోతి బుద్ధ ప్రకాష్ కృషి ఎంతో ఉన్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పిలుపు ఇచ్చినా కూడా సింగరేణి ఆచరించి అమలు చేయడంలో సింగరేణి సంస్థ ముందు వరుసలో ఉంటుందని తెలియ చేసినారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ ఓ టు జిఎం ఎం. గోవిందా రావు, డిజిఎం (ఫైనాన్స్) ఐ.సుధీర్, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, కొత్తగూడెం ఏరియా ఇతర వివిధ విభాగాల అధిపతులు, అధికారులు జిఎం కార్యాలయ ఉద్యోగులు, కాంట్రా



క్ట్ ఉద్యోగులు హాజరయ్యారు.

# ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడమే నా లక్ష్యం

**-సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి**

తెలంగాణ పత్రిక,తలకొండపల్లి (కల్వకుర్తి) సెప్టెంబర్ 17

తలకొండపల్లి మండలం లింగారావుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఉదయం 10 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతంతో పాటు తెలంగాణ గేయాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు పారదర్శకమైన, మెరుగైన పాలన అందించడంతో పాటు గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీటి వసతి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ప్రజాపాలనలో ప్రజల అవసరాలు, సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారం చూపడం ముఖ్యమని, గ్రామ అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు పంచాయతీ పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేస్తారని



తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్, మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య, వార్డు సభ్యులు శివలింగం, జంగయ్య, లక్ష్మీదేవి-వెంకటయ్య, శ్రీజ-రాజేష్, భాగ్య-చెన్నయ్య, రమ్య-ప్రమోద్,ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ప్రసన్న మేడం, ఎఫ్ఏ రాములు, గ్రామ వీఓఏ సాత్విక, ఆశా వర్కర్లు పద్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ నాయకులు ప్రతాప్ రెడ్డి, తిరుపతి గౌడ్, రాములు, చెన్నయ్య, శేఖర్, జంగయ్య, శ్రీను, జంగిలి మహేష్ చారి, నర్సింహా, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాపాలన దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రజల కోసం పోరాడింది కమ్యూనిస్టు పార్టీయే: యూసఫ్




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17:

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో షాపూర్‌నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ జాతీయ సమితి సభ్యుడు యూసఫ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ సంస్థానంలో నిజాం, రజాకార్ల అరాచకాలకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు పోరాటం చేశారని పేర్కొన్నారు. భూమి, విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపుతో తెలంగాణలోని అనేక గ్రామాల ప్రజలు సాయుధ పోరాటంలో పాల్గొన్నారని యూసఫ్ అన్నారు. భూస్వాముల ఆధీనంలో ఉన్న భూములను పేదలకు పంచేందుకు పోరాటం జరిగిందని తెలిపారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం ఉధృతమైన సమయంలో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి సంబంధించిన పరిణామాలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. పటేల్ సైన్యం రాక అనంతరం నిజాంను గవర్నర్‌గా నియమించడం ప్రజా రాజ్యం కోసం కాకుండా భూస్వాముల ప్రయోజనాలను కాపాడేందుకేనని యూసఫ్ ఆరోపించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సీపీఎం మండల కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని అన్నారు. సాయుధ పోరాట చరిత్రను వివిధ రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా వివరిస్తున్నాయని ఆరోపించారు. చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యుడు నర్సింహారెడ్డి, నాయకులు బక్కరి మల్లేష్, శ్రీనివాస్, మహేందర్, సీపీఎం నాయకుడు శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, వందలాది మంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



ఓదెల సెప్టెంబర్ 17 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు ఓదెల తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన తహసిల్దార్ బి వనజా నాయక్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎంపీడీవో అనిల్ రెడ్డి. మండల విద్యా వనరుల కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎంఈఓ వై రమేష్ అదేవిధంగా పలు ప్రభుత్వ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు అంతేకాకుండా పోలీస్ స్టేషన్లో ఎస్సై సనత్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీలో ఆయా గ్రామ సర్పంచులు మరియు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు కార్యక్రమంలో తహసిల్దార్ బి వనజ నాయక్ ఎంపీడీవో అనిల్ రెడ్డి ఎంఈఓ వై రమేష్ ఎపిఎం సంపత్ ఏవో భాస్కర్ ఏపీఓ మమత తో పాటు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌతమ్ చంద్రమౌళి సీనియర్ అసిస్టెంట్ దుర్గేష్ జూనియర్ అసిస్టెంట్ సాయి శివ తోపాటు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# ఓ..విఘ్నేశ్వర మీ నిమజ్జనానికి ఏర్పాట్లు ఎప్పుడు..! యాడదికి ఒక్కసారైనా కనికరించరా

జగిత్యాల, సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ పరిధిలో చింతకుంట చెరువులోని వినాయకుని నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి కాలేదు. నేటికి ఐదు రోజులు గడుస్తున్న నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి కాకపోవడంతో జగిత్యాల పట్టణ వాసులు తీవ్ర విస్మయానికి గురవుతున్నారు. వాస్తవానికి వినాయక చవితి మొదలైందంటే కొందరు మూడో రోజు నుండే వినాయకుని నిమజ్జనం చేస్తారు. కానీ ఇక్కడ మాత్రం అది కనబడలేదు నేటికీ ఐదు రోజులు గడుస్తున్నా చెట్లు పొదలు నాచు కుళ్ళిన పదార్థాలు పిచ్చి మొక్కలతో పూర్తిగా కుళ్ళిన పదార్థాలతో పేరుకుపోయి దుర్వాసనతో నిండిపోయింది. అక్కడ ఉన్న పరిసర ప్రాంతాలు అపరిశుభ్రతతో నేలకోని ఉండడంతో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయకపోవడం నీళ్లు కలుషితమై నిమజ్జనం సమయంలో నీరులో కలుషితమైన విషపదార్థాలు ఒంటికి పట్టుకుని గజ్జి తామర దద్దుర్లు తదితర అంటు వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. మున్సిపల్ సిబ్బంది అధికారులు చర్యలు తీసుకొని నిమజ్జనానికి సౌకర్యాలు కల్పించి కలుషితమైన నీటిని శుభ్రం చేసే విధంగా మున్సిపల్ అధికారులు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల పట్టణ వాసులు కోరుతున్నారు.